TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

ఎడిటర్ : పోలగోని రాజేష్ తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 92 పేజీలు : 8 శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931




# కొత్త ఆవిష్కరణలతో జీవితాలు

- ఎన్నికలకు ముందు చెప్పినట్లు ఏఐకి తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం: రేవంత్ రెడ్డి
- గ్లోబల్ ఏఐ సదస్సులో 'ఫ్యూచర్ సిటీ' లోగోను ఆవిష్కరించిన సీఎం
- సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చివేశాయన్న ముఖ్యమంత్రి
- విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరి ఏ నగరమూ సిద్ధంగా లేదన్న సీఎం
- ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశామన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్

ఎన్నికలకు ముందు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా ఏఐకి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించబోయే 'ఫ్యూచర్ సిటీ' లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చివేశాయన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణే ఏఐ అని పేర్కొన్నారు. కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పును తీసుకువస్తాయన్నారు. అవి ఆశలతో పాటు భయాన్ని కూడా తీసుకువస్తాయన్నారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయని.. సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐ రోడ్ మ్యాప్ ఆవిష్కరించారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి - మిగతా3లో




# ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇక ఉచిత విద్యుత్

- జీవో జారీ చేసిన సర్కారు
- రాష్ట్రంలో 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా: భట్టివిక్రమార్క
- తమ ప్రభుత్వం గురువులకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్న భట్టివిక్రమార్క
- మన విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందన్న ఉపముఖ్యమంత్రి
- అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్

తెలంగాణలోని మొత్తం 27, 862 ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితం గా విద్యుత్ సరఫరా చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్ర ్మంలో ఆయన మాట్లాడుతూ... గురువులకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ - మిగతా3లో



## ఉక్రెయిన్‌తో యుద్ధం.. భారత్‌తో టచ్‌లో ఉన్నాం

- ఉక్రెయిన్ అంశంలో భారత్‌తో నిరంతరం సంప్రదింపులు జరుగుతుంది
- యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు భారత్ చాలా నిష్టతో పనిచేస్తున్నాం
- చర్చలతో సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఉక్రెయిన్‌కు ఉంటే, దానికి తాము సిద్దంగా ఉన్నాం
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

# కేసీఆర్ మౌనమే వ్యూహామా?

- కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత ఆయన కార్యచరణ ఉంటుందని.. వెంటనే రైతుల కోసం టూర్ కి వెళ్తారని బీఆర్ఎస్ వర్గాలు లీక్ ఇచ్చాయి.
- కానీ అది లీక్ గానే మిగిలింది .ఆయన సైలెంట్ గానే ఉన్నారు.
- అయితే రైతు రుణమాఫీ ఇతర అంశాలపై కాంగ్రెస్ తీరును ఎండగట్టేందుకు కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లేందుకు రెడీ అయ్యారు
- రూట్ మ్యాప్ పై కసరత్తు కూడా చేశారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.



హైదరాబాద్

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చాలా రోజుల తర్వాత ఇటీవల బయట కనిపించారు. బయట అంటే.. ఆయన ఫామ్ హౌస్‌లోనే జైలు నుంచి వచ్చిన కుమార్తెకు స్వాగతం చెబుతూ కనిపించారు. ఆ దృశ్యాలు బయటకు వచ్చాయి. అప్పటి వరకూ దాదాపుగా రెండు నెలలు ఆయన బయట కనిపించకపోయే సరికి ఆరోగ్యం బాగో లేదన్న పుకార్లు కూడా వచ్చాయి. కానీ కేసీఆర్ వేటినీ పట్టించుకోలేదు. బయటకు రాలేదు. కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత ఆయన కార్యచరణ ఉంటుందని.. వెంటనే రైతుల కోసం టూర్ కి వెళ్తారని బీఆర్ఎస్ వర్గాలు లీక్ ఇచ్చాయి. కానీ అది లీక్ గానే మిగిలింది .ఆయన సైలెంట్ గానే ఉన్నారు. ఇంతటి వరదలు వస్తే ప్రతిపక్ష నేత కేసీఆర్ కనీసం బయటకు వచ్చి కూడా చూడలేదని.. అలాంటి ప్రతిపక్షానికి తాము ఎలా సమాధానం చెప్పాలని - మిగతా3లో




## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటి ప్రవాహం

- భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- గంట గంటకు పెరుగుతున్న వరద ప్రవాహం
- దవళేశ్వరం బ్యారేజ్ నుంచి 8 లక్షల 37వేల క్యూసెక్కులు సముద్రంలోకి

హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతోంది. మంగళవారం రాత్రి 41 అడుగుల నీటిమట్టం నమోదు కాగా..బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు 43 అడుగులకు చేరింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక - మిగతా3లో



## పదేండ్లలో 32 రెట్లు పెరిగిన సౌరశక్తి సామర్థ్యం

- గత పదేండ్లలో దేశం గ్రీన్ ఎనర్జీలో ఎంతో పురోగతి సాధించింది
- ఈ వేగం, విస్తృతితో భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సాధిస్తుంది
- ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్కృతులు సూర్యుడిని వారి వారి పద్ధతుల్లో గౌరవిస్తాయి
- పునరుత్పాదన ఇంధనలో ప్యారిస్ ఆశయాలను సాధించిన తొలి జీ20 దేశం భారత్

# మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి



- రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదు
- తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి
- పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు. రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా - మిగతా3లో

# భారత్‌లో సింగపూర్ భారీగా పెట్టుబడులు

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్నారు. బుధవారం సింగపూర్ చేరుకున్న ఆయనకు అఖండ స్వాగతం లభించగా, గురువారం సింగపూర్ పార్లమెంట్‌లో కూడా ఘనస్వాగతం లభించింది. అంతకుముందు ప్రధాని మోడీ బ్రూనైలో పర్యటించారు. ఇక, రెండో రోజు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో ప్రధాని మోదీ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.ఆ తర్వాత సింగపూర్ పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఇతర ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమయంలో, సెమీకండక్టర్లకు సంబంధించిన ప్రధాన ఒప్పందంతో సహా రెండు దేశాల మధ్య అనేక ముఖ్యమైన ఒప్పందాలు జరిగాయి. డిజిటల్ టెక్నాలజీ, హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో భారత్, సింగపూర్ మధ్య ఒప్పందాలు కూడా కుదిరాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, లారెన్స్ వాంగ్ నాయకత్వంలో సింగపూర్ మరింత వేగంగా పురోగమిస్తుందని కొనియాడారు. సింగపూర్ ఒక దేశం మాత్రమే కాదు, అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికి సింగపూర్ స్ఫూర్తి. భారతదేశంలో కూడా అనేక సింగపూర్‌లను సృష్టించాలనుకుం టున్నామన్నారు ప్రధాని మోదీ. ఈ దిశలో రెండు దేశాలు కలిసి పని




చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భారతదేశం-సింగపూర్ ద్వైపాక్షిక సంబంధాల 60వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ పర్యటన జరుగుతోంది, ఇది రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను మరింత బలోపేతం చేయడానికి ఉద్దేశించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ సింగపూర్‌లోని వ్యాపారవేత్తలు, పెద్ద కంపెనీల సీఈవోలతో సమావేశమయ్యారు. దక్షిణ చైనా సముద్రం, మయన్మార్ వంటి ప్రాంతీయ అంశాలపై చర్చించారు. సింగపూర్ యాఇంఔ దేశాలలో భారతదేశం అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ప్రపంచంలో భారతదేశం ఆరవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. సింగపూర్ భారతదేశానికి ఎఫ్‌డిఐకి ప్రధాన వనరుగా ఉంది. సెమీకండక్టర్ రంగంలో 20 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉంది.భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ నిబద్ధతను తెలియజేసేందుకు అనేక ప్రముఖ సింగపూర్ కంపెనీలకు చెందిన టాప్ సీఈవోలు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బ్లాక్‌స్టోన్ సింగపూర్, టెమాసెక్ హోల్డింగ్స్, సెంబ్‌కార్ప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్యాపిటా ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, ూ టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మరియు ఇతర ప్రముఖ కంపెనీలకు చెందిన నాయకులు ఉన్నారు. చర్చల సందర్భంగా, తమ ఆర్థిక సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలోని విభిన్న రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి తమ నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా భారతదేశంను ఎంచుకుంటున్నట్లు అయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక వృద్ధిని పెంచడానికి చేపట్టిన వ్యూహాత్మక కార్యక్రమాలపై చర్చించారు.ఈ హై-ప్రొఫైల్ సింగపూర్ సంస్థల నిబద్ధత భారతదేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నారు. పెట్టుబడి రంగాలలో మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్ నుండి డేటా సెంటర్లు, విమానయానం వరకు అనేక రకాల రంగాల ప్రతినిధులతో ప్రధాని మోదీ చర్చలు జరిపారు.

# ఉక్రెయిన్‌తో యుద్ధం.. భారత్‌తో టచ్‌లో ఉన్నాం

**మాస్కో:** భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధం విషయంలో.. భారత్ అభిప్రాయాలను గౌరవిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్‌తో పాటు మరో రెండు దేశాల మాటలను కూడా ఆలకిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉక్రెయిన్ అంశంలో భారత్‌తో నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నట్లు పుతిన్ పేర్కొన్నారు. యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు భారత్ చాలా నిష్టతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. రష్యా ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ అభిప్రాయాలను వెల్లడించారు.

వాడివొస్టోక్‌లో జరిగిన ఈస్టర్న్ ఎకానమిక్ ఫోరమ్ సదస్సు అంశాలను పుతిన్ పేర్కొన్నారు. చర్చలతో సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఉక్రెయిన్‌కు ఉంటే, దానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. అయితే ఇటీవల కొన్ని వారాల క్రితం భారత ప్రధాని మోదీ.. ఉక్రెయిన్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ ఆయన అధ్యక్షుడు




జెలెన్‌స్కీతో కలిశారు. ఈ నేపథ్యంలో పుతిన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

స్నేహితులను, భాగస్వామ్యులను గౌరవిస్తామని, ఉక్రెయిన్‌తో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు చైనా, బ్రెజిల్, ఇండియా ఇస్తున్న సలహాలను స్వీకరిస్తున్నామని, ఈ అంశంపై మిత్రదేశాలతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పుతిన్ చెప్పారు. ఉక్రెయిన్‌తో చర్చలు నిర్వహించడంలో భారత్ కీలక పాత్ర పోషించనున్నట్లు రష్యా అధ్యక్ష భవన ప్రతినిధి దిమిత్రి పిస్కోవ్ తెలిపారు. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, పుతిన్‌తో పాటు జెలెన్‌స్కీ, అమెరికన్లతోనూ మోదీ మంచి పరిచయం ఉన్నదని, ప్రపంచ వ్యవహారాల్లో భారత్ తన అవకాశాన్ని వాడుకోవడానికి ఇది సందర్భం అవుతుందని, అమెరికా-ఉక్రెయిన్ దేశాలను శాంతి వైపుగా మళ్లించే సత్తా భారత్‌కు ఉన్నట్లు పిస్కోవ్ వెల్లడించారు. అయితే ఉక్రెయిన్, రష్యా వివాదంలో మధ్యవర్తిత్వం నిర్వహించేందుకు ప్రధాని మోదీ సిద్ధంగా ఉన్నారా లేదా అన్న విషయాన్ని మాత్రం పిస్కోవ్ స్పష్టం చేయలేదు. జెలెన్‌స్కీతో భేటీకి కొన్ని వారాల ముందే పుతిన్‌ను కూడా మోదీ కలిశారు. అయితే ఉక్రెయిన్ అంశంలో శాంతి స్థాపన కోసం మోదీ ప్రయత్నిస్తారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తాము శాంతి వైపు ఉంటామని ఇటీవల పర్యటనలో మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే.

## అదుపుతప్పి లోయలోపడిన వాహనం..

### నలుగురు ఆర్మీ సిబ్బంది మృతి



సిక్కింలో రోడ్డు ప్రమాదం సంభవించింది. వాహనం అదుపుతప్పి 700 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మీ సిబ్బంది పశ్చిమ బెంగాల్‌లోని పెడాంగ్ నుంచి సిక్కింలోని పాక్యోంగ్ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి సుమారు 700 నుంచి 800 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన వారంతా పశ్చిమ బెంగాల్‌లోని బినాగురికి చెందిన ఎన్‌రోట్ మిషన్ కమాండ్ విభాగానికి చెందిన వారుగా భారత ఆర్మీ అధికారులు తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన పంజాబ్

### విద్యుత్తుపై సబ్సిడీ ఎత్తివేత

చండీఘడ్: ఉచితాలతో దివాళా తీసిన పంజాబ్ సర్కార్ ఇప్పుడు ఆదాయం పెంచే పనిలో పడింది. పంజాబ్ మంత్రి మండలి ఇవాళ రెండు కీలక నిర్ణయాలను తీసుకున్నది. పెట్రోల్, డీజిల్‌పై ధరలను పెంచింది. ఇక ఇంటి విద్యుత్తుపై ఉన్న సబ్సిడీని తాత్కాలికంగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం భగవంత్‌మాన్ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. పెట్రోల్ పై 61 పైసలు, డీజిల్‌పై 92 పైసల్ పెంచారు. దీని వల్ల రాష్ట్రానికి అదనంగా 1500 నుంచి 1700 కోట్ల ఆదాయం వచ్చే అవకా శాలు ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. తీవ్ర ఆర్థిక వత్తిడి లో ఉన్న పంజాబ్ సర్కార్.. ఆగస్టు నెలకు చెందిన జీతాలు, పెన్షన్‌ను రిలీజ్ చేయడంలో జాప్యం చేస్తున్నది. 7 కిలోవాట్ల వరకు విద్యుత్తును వినియోగించే ఇండ్లకు యూనిట్‌పై ఇచ్చే రూ.2.50 సబ్సిడీని ఎత్తివేస్తున్నట్లు పంజాబ్ సర్కారు తెలిపింది. ఈ స్కీమ్‌ను గత కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. అయితే డొమెస్టిక్ వినియోగదారులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆర్థిక మంత్రి హర్పాల్ చీమా తెలిపారు. కొందరికి రెండు సబ్సిడీలు అందుతున్నాయని, వాటిని తగ్గించడం వల్ల రాష్ట్రానికి 392 కోట్లు ఆదా అవుతాయని తెలిపారు.

# పదేండ్లలో 32 రెట్లు పెరిగిన సౌరశక్తి సామర్థ్యం

తొలి అంతర్జాతీయ సోలార్ ఫెస్టివల్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచమంతా ఈరోజు సూర్యుడి ప్రభావాన్ని మననం చేసుకుంటూ మెరుగైన భూమండలం కోసం ప్రతిఒక్కరినీ ఈరోజు ప్రేరేపిస్తుందని ప్రధాని ఆకాంక్షించారు. గత పదేండ్లలో దేశం గ్రీన్ ఎనర్జీలో ఎంతో పురోగతి సాధించిందని గుర్తుచేశారు. పదేండ్లలో దేశ సౌరశక్తి సామర్థ్యం 32 రెట్లు పెరిగిందని చెప్పారు. ఈ వేగం, విస్తృతితో భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదాల్లో నిక్షిప్తమైన మంత్రాల్లో అత్యంత ప్రముఖమైనవి సూర్యుడి గురించి ప్రస్తుతించినవి ఉన్నాయని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియో సందేశంలో పేర్కొన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ మంత్రాన్ని పఠిస్తారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్కృతులు సూర్యుడిని వారి వారి పద్ధతుల్లో గౌరవిస్తాయని చెప్పారు. పునరుత్పాదన ఇంధనలో ప్యారిస్ ఆశయాలను సాధించిన తొలి జీ20 దేశం భారత్



అని తెలిపారు. సౌర శక్తి రంగంలో తిరుగులేని వృద్ధితోనే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సౌరశక్తిని ప్రోత్సహించేందుకు తాము కొద్దినెలల కిందట ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిల్ యోజనను ప్రారంభించామని తెలిపారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ. 75000 కోట్లు వెచ్చిస్తోందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా కోటి మంది గృహస్థులు తమ ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను అమర్చుకునేందుకు ఊతమిస్తామని తెలిపారు.

# లంచం ఇవ్వాలనుకున్నారు.. పోలీసులపై అభయ తల్లిదండ్రుల సంచలన ఆరోపణలు

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో గత నెలలో దారుణ హత్యాచారానికి గురైన జూనియర్ వైద్యురాలు అభ య తల్లిదండ్రులు పోలీసులపై సంచలన ఆరోపణలు చేశారు. తమ కుమార్తె మృతదేహాన్ని హడావిడిగా దహనం చేయాలని పోలీసులు అనుకున్నారని.. ఇందుకోసం



తమకు లంచం ఇవ్వజూపారని వారు ఆరోపించారు. తద్వారా కేసును అణచి వేసేందుకు ప్రయత్నించారని అన్నారు. ఈ ఘటనకు నిరసన గా కోల్‌కతాలో రాత్రి జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం అభయ తండ్రి మాట్లాడుతూ.. "హత్యాచార కేసులో ప్రజలకు నిజాలు తెలియనివ్వకుండా పోలీసులు ప్రయత్నించారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా మాకు అనుమతించలేదు. పోస్టుమార్టం అయ్యేంత వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లోనే మమ్మల్ని ఉంచారు. మృతదేహాన్ని మాకు అప్పగిస్తున్న తరుణంలో ఓ సీనియర్ పోలీస్ అధికారి మాకు లంచం ఇవ్వజూపారు. దాన్ని మేం తిరస్కరించాం. ఇలా మొదటి నుంచి కేసు అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు" అని అన్నారు.

**పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ..**

హత్యాచార ఘటనపై తొలుత రాష్ట్ర పోలీసుల బృందం విచారణ చేపట్టింది. అప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మిన్నంటడం, పోలీసుల దర్యాప్తుపై అనుమానాలు రావడంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సీబీఐకి కేసును అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు తీర్పు వెలువరించింది. ప్రస్తుతం ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు స్పీడప్ చేసింది. నిందితుడు సంజయ్ రాయ్‌కి ఇప్పటికే వివిధ పరీక్షలు నిర్వహించారు. అతనితోపాటు ఆర్‌జీ కర్ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌కి కూడా పాలీగ్రాఫ్ పరీక్ష జరిపారు.

**సుప్రీంను ఆశ్రయించిన సందీప్..**

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ (%ఖుఅఎఅజూ +ష్ట్రశీంష్ట్ర%)ను సీబీఐ (%జదీ×%) సోమవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వైద్య కళాశాల, ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగంపై ఆయనను సీబీఐ అరెస్టు చేసింది. ఘోష్ తన హయాంలో అవకవతవకలకు పాల్పడ్డారంటూ సీబీఐ ఇటీవల ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు ఘోష్‌తో మూడు ప్రైవేటు సంస్థలపై కూడా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అవినీతి కేసుకు సంబంధించి ఘోష్ నివాసంపై ఆగస్టు 25న సీబీఐ దాడులు జరిపి రోజంతా సోదాలు చేపట్టింది. ఆసుపత్రి సెమినార్ హాలులో ఆగస్టు 9న అత్యాచారం, హత్యకు గురైన ట్రయినీ డాక్టర్ కేసును సైతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. కాగా, ఘోష్ తన హయాంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా విచారణ జరుపుతోంది. ఘోష్‌పై ఆరోపణల నేపథ్యంలో ఆయన సభ్యత్వాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవల రద్దు చేసింది. అయితే ఈ కేసులో తననూ కక్షిదారుగా చేర్చాలన్న తన అభ్యర్థనను హైకోర్టు కొట్టేయడాన్ని సందీప్ ఘోష్ సుప్రీంలో సవాల్ చేశాడు. ఈ పిటిషన్‌పై త్వరలో విచారణ జరగనుంది. కాగా.. బుధవారం ఘోష్‌ను కోర్టు ముందు హాజరుపరచడానికి తీసుకెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడికి యత్నించారు.

## సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన



తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాది మర్చి 21వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేయడంతో.. కేజ్రీవాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇక ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మాత్రమే జైల్లో ఉన్నారు. ఈ ఆగస్ట్‌లో ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన ముగ్గురు.. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత, ఆప్ పార్టీ కమ్యూనికేషన్ మాజీ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌లు బెయిలుపై విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో గతంలో అరెస్టయిన ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.

## రామ్ రహీమ్‌కు ఆరుసార్లు పెరోల్ మంజూరు చేసిన మాజీ జైలు అధికారి.. బీజేపీ తొలి లిస్ట్‌లో అభ్యర్థి

**చండీగఢ్:** అత్యాచారం కేసులో దోషి, డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ ఇప్పటికే పది సార్లు పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. ఆయనకు ఆరు సార్లు పెరోల్ ఇచ్చిన మాజీ జైలు అధికారికి బీజేపీ టికెట్ ఇచ్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిగా తొలి జాబితాలో పేర్కొంది.




దీంతో బీజేపీపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇద్దరు మహిళలపై అత్యాచారం కేసులో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు 20 ఏళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. హర్యానాలోని రోహ్‌తక్ జిల్లాలోని సునారియా జైలులో ఆయన శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే గుర్మీత్ రామ్ రహీమ్ నాలుగేళ్లలో పది సార్లు పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. లోక్‌సభ ఎన్నికల ముందు జనవరిలో 50 రోజులు పెరోల్‌పై విడుదలయ్యాడు. తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆగస్ట్ నెలలో 21 రోజులు పెరోల్ పొందాడు. కాగా, గుర్మీత్ రామ్ రహీమ్‌కు ఆరు సార్లు పెరోల్ మంజూరు చేసిన జైలు అధికారి సునీల్ సంగ్వాన్ ఇటీవల ఆ పోస్ట్‌కు రాజీనామా చేశారు. అయితే 67 మంది అభ్యర్థులతో బీజేపీ విడుదల చేసిన తొలి జాబితాలో సునీల్ సంగ్వాన్ పేరును ఆ పార్టీ పేర్కొంది. దాద్రీ స్థానం అభ్యర్థిగా ప్రకటించింది. మరోవైపు 2019లో ఆ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన బీజేపీ మాజీ నేత సోమ్‌వీర్ సాంగ్వాన్ మళ్లీ అక్కడి నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. దీని కోసం కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరనున్నట్లు తెలుస్తున్నది. అయితే గుర్మీత్‌కు చాలా సార్లు పెరోల్ మంజూరు చేయడం, ఆయనకు ఆరు సార్లు పెరోల్ ఇచ్చిన మాజీ జైలు అధికారికి బీజేపీ టికెట్ ఇవ్వడంపై కాంగ్రెస్ మండిపడింది.

## వికీపీడియాను మందలించిన ఢిల్లీ హైకోర్టు.. కారణమిదే..




ప్రముఖ సమాచార సంస్థ వికీపీడియాకు షాక్ తగిలింది. వార్తా సంస్థ ఏఎన్ఐ వికీపీడియాపై పరువు నష్టం కేసు వేసిన విషయంలో కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత న్యాయవ్యవస్థ ఆదేశాలను పాటించకపోతే, భారతదేశంలో తమ వ్యాపారాన్ని మూసివేయమని ప్రభుత్వాన్ని ఆదేశిస్తామని స్పష్టం చేసింది. మీకు భారతదేశం నచ్చకపోతే ఇక్కడ మీ కార్యాకలాపాలు మూసివేయాలని కోర్టు తెలిపింది. అయితే కోర్టు ఎందుకు ఈ వ్యాఖ్యలు చేసింది, ఏం జరిగిందనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రచారం సాధనం?

వికీపీడియా తన పేజీలో ANIని ప్రస్తుత ప్రభుత్వానికి 'ప్రచార సాధనం'గా పేర్కొన్న సమాచారాన్ని రాసిందని వార్తా సంస్థ తెలిపింది. ఈ క్రమంలో వార్తా సంస్థ ఏఎన్ఐ వికీపీడియాపై ఢిల్లీ కోర్టులో రూ.2 కోట్ల పరువునష్టం దావా వేసింది. వికీపీడియా తన ప్లాట్‌ఫారమ్‌లో సవరణలు చేసుకోవడానికి వ్యక్తులను అనుమతిస్తోందని ANI ఆరోపించింది. ANI పేజీలో వార్తా సంస్థకు బదులుగా ప్రభుత్వ ప్రచార సాధనంగా ఉందని వికీపీడియా ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు గురువారం (సెప్టెంబర్ 5, 2024) వికీపీడియాకు ధిక్కార నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలో న్యాయస్థానం ఆ సంస్థను హెచ్చరించింది. వికీపీడియా తన ప్లాట్‌ఫారమ్‌లోని వార్తా సంస్థ పేజీలలో అవమానకరమైన విషయాలను ప్రచురిస్తోందని %ూచీ×% ఆరోపించింది. ఈ విషయాన్ని ఆపివేయాలని, తొలగించాలని కోర్టును డిమాండ్ చేసింది. స్పందించిన కోర్టు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నవీన్ చావ్లా ఈ కేసులో వికీపీడియా న్యాయవాది వాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఎందుకంటే ఈ సంస్థ భారతదేశంలో స్థావరం కానందున కోర్టుకు హాజరు కావడానికి ఆయనకు సమయం పట్టింది. మౌఖిక వ్యాఖ్యలు చేస్తూ ఇకపై ఈ అంశాన్ని సహించేది లేదని కోర్టు తెలిపింది. అవసరమైతే దేశంలోనే మీ కార్యకలాపాలు మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరతామని కోర్టు తెలిపింది. తదుపరి విచారణ సమయంలో కోర్టుకు హాజరు కావాలని వికీపీడియా అధీకృత ప్రతినిధిని కోర్టు కోరింది. ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను అక్టోబర్ 25, 2024కు కోర్టు వాయిదా వేసింది. అంతకుముందు సమన్లు జారీ చేసిన తర్వాత వికీపీడియా ప్రతినిధి ఆగస్టు 20, 2024న కోర్టుకు హాజరయ్యారు.

# కొత్త ఆవిష్కరణలతో జీవితాలు

-మొదటిపేజీ తరువాయి

చేపట్టే చర్యలను పేర్కొన్నారు. హైదరాబాద్ లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. కొత్త ఆవిష్కరణలు ఆశలతో పాటు భయాన్ని తీసుకొస్తాయని.. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదని అన్నారు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశామని.. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుందని చెప్పారు. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోందని పేర్కొన్నారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దామని అన్నారు.'సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారింది. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయింది. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్.. ఇలా ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. ఆధునిక సాంకేతికతతో ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ వాడడం మన తరం చేసుకున్న అదృష్టం. ఇవాళ ప్రపంచ సాంకేతిక రంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుంది. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయాం. భారతదేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరే సిటీ




పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదు. ఇందుకు సంబంధించిన సవాళ్లను స్వీకరించడమే కాదు. భవిష్యత్తును సృష్టిస్తాం. హైదరాబాద్‌ను ంఎ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామ నేందుకు ఈ సదస్సు నిదర్శనం. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతం.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.ఏఐలో పట్టు సాధించబోతున్నామని.. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. డీప్ ఫేక్ లాంటి ఘటనలు జరగకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని.. ప్రపంచ స్థాయి యూనివర్శిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాబోయే 2 రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐపైనా చర్చలు,స సెమినార్లు ఉంటాయని అన్నారు. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ తప్పించి, మరే నగరం కూడా సిద్ధంగా లేదన్నారు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశామన్నారు. నాస్కాం సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతున్నట్లు తెలిపారు. ఆవిష్కరణలకు సంబంధించి నిపుణులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరించుదామన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇక ఉచిత విద్యుత్

-మొదటిపేజీ తరువాయి

వర్షాలు, వరదల కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్‌ని సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్‌పై విద్యుత్‌శాఖ జీవో జారీ చేసింది. మొత్తం 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉచిత విద్యుత్‌పై ప్రకటన చేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం కంపెనీలకు అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థ లేదని.. రాష్ట్ర విద్యా వ్యవస్థ



మారాల్సి ఉందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని.. అంతర్జాతీయంగా పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నా మన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసిన సమయంలో చక్కగా సహకరించారని.. ఉపాధ్యాయులు ఎంత గొప్ప వారైతే సమాజం అంత గొప్పగా మారుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. మన విద్యావ్యవస్థ ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా లేదన్నారు. మన విద్యావ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని పేర్కొన్నారు. అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఐఐటీలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. మన విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీపడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలను వారు చాలా చక్కగా అమలు చేస్తున్నారని కితాబునిచ్చారు. ఇంగ్లీష్ మీడియంను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు ఎంతో సహకరించారని గుర్తు చేసుకున్నారు. గురువులు ఎంత గొప్పవాళ్లైతే సమాజం కూడా అంతే గొప్పగా మారుతుందన్నారు.

# కేసీఆర్ మౌనమే వ్యూహమా

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు ప్రతిపక్ష నేత ఫామ్ హౌస్ కు పరిమితం అయితే.. ఆయన కుమారుడు అమెరికాలో జల్సా చేస్తున్నారని.. అక్కడ్నుంచి సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ను రేవంత్ టార్గెట్ చేయడం ఇదే మొదటి సారి కాదు. అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడం దగ్గర్నుంచి కేసీఆర్ ఎందుకు బయటకు రారని పదే పదే ప్రశ్నిస్తూ వస్తున్నారు. కానీ బీఆర్ఎస్ వద్ద సరైన సమాధానమే లేకుండా పోయింది. అయితే రైతు రుణమాఫీ ఇతర అంశాలపై కాంగ్రెస్ తీరును ఎండగట్టేందుకు కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లేందుకు రెడీ అయ్యారని.. రూట్ మ్యాప్ పై కసరత్తు కూడా చేశారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. వాతావరణం సాధారణంగా ఉంటే ఈ పాటికి ఆయన బస్సు తెలంగాణ రోడ్లపై పరుగులు పెడుతూ ఉండేదని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడేవారని అంటున్నారు. వర్షం తగ్గిన తర్వాత మంచి రోజు చూసుకుని కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తారని చెబుతున్నారు. అయితే ప్రజల్లోకి వెళ్లడానికి ఇంత కన్నా మంచి సందర్భం ఏమి ఉంటుందని.. ప్రభుత్వ వైఫల్యంపై విరుచుకుపడితే పార్టీకే మేలు కదా అని బీఆర్ఎస్ నేతల్లోనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. సిక్సర్ కొడతారు. అప్పటి వరకూ ఆయన చుట్టు ముసురుకున్న వ్యతిరేకత అంతా పాజిటివ్ గా మారుతుంది. రేవంత్ ప్రభుత్వానికి సమయం ఇచ్చేందుకే ఆయన సైలెంట్ గా ఉన్నారని.. ఇవాళ కాకపోతే రేపు.. రేపు కాకపోతే ఎల్లుండి ఆయన ప్రజల్లోకి వస్తారని .. కాంగ్రెస్‌కు చుక్కలు చూపిస్తారని బీఆర్ఎస్ వర్గాలు నమ్ముతున్నాయి. అయితే మంచి అవకాశాల్ని కోల్పోతున్నామన్న భావన మాత్రం కొంత మంది బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అయితే పార్టీ పుంజుకునే అవకాశం ఉందని, అదే సమయంలో అనుకున్న సంఖ్యలో వలసలు లేకపోతే అనర్హత వేటు పడే ప్రమాదాన్ని ఎదుర్కొవాల్సి వస్తుందని కొందరు ఎమ్మెల్యేలు భయపడుతున్నట్లు చెబుతున్నారు. కేసీఆర్ కూడా తనను కలిసిన ఎమ్మెల్యేలతో వలస వెళ్లిన వారిపై అనర్హత వేటు వేయించడంతోపాటు కాంగ్రెస్ హామీలపై ఆరా తీస్తున్నట్లు చెబుతున్నారు. జంపింగ్ ఎమ్మెల్యేలపై వేటు వేయడమే టార్గెట్‌గా పెట్టుకున్న బీఆర్ఎస్?. పార్టీ అధినేత రంగంలోకి దిగిన తర్వాత అనర్హత వేటు ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా పావులు కదుపుతోందంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎక్కువగా ఫాం హౌస్‌లో ఉంటున్న మాజీ సీఎం కేసీఆర్? తనను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలు, నాయకులకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతోందని తాజాగా అంచనాకు వచ్చిన కేసీఆర్? స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి పునర్ వైభవం తెచ్చేందుకు ఇప్పటి నుంచే తగిన కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం రైతు రుణమాఫీపై అసంతృప్తి ఎక్కువగా ఉన్నట్లు బీఆర్ఎస్ అంచనా వేస్తోంది.రకరకాల నిబంధనలు విధించడం వల్ల.. 30 వేల కోట్లకుపైగా అవుతుందని అంచనా వేసిన రైతు రుణమాఫీ కేవలం 17 వేల కోట్లతో సరిపెట్టిందని ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ విషయమై కృష్ణార్జునులు హరీశ్ రావు, కేటీఆర్ ఇప్పటికే ఫైట్ చేస్తున్నారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురిచేయాలని భావిస్తోంది బీఆర్ఎస్. ఇందుకోసం నేరుగా అధినేత రంగంలోకి దిగితే స్థానిక ఎన్నికల్లో అడ్వాంటేజ్ అయ్యే అవకాశం ఉందని ఊహిస్తోంది. కేసీఆర్ కూడా తగిన సమయం వరకు వేచి చూద్దామని ఇన్నాళ్లు ఆగారని.. ఇప్పుడు సమయం ఆసన్నమైనందున సమర శంఖం పూరించాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. వినాయక చవితి తర్వాత ఎప్పుడైనా, రైతు యాత్రలు ప్రారంభించేలా ప్లాన్ చేయాలని పార్టీ యంత్రాంగాన్ని ఆదేశించినట్లు చెబుతున్నారు.

# తాడ్వాయి ఫారెస్ట్ విచారణ షురూ

**వరంగల్ :** ములుగు జిల్లా తాడ్వాయి, పస్రా ఫారెస్ట్ రేంజ్ లో ఏకంగా 200 హెక్టార్లలో చెట్లు నేల మట్టం కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గతంలో ఎంతటి భారీ వర్షాలు కురిసినా అటవీ ప్రాంతాలు ప్రభావితమైన దాఖలాలు చాలా తక్కువే. కానీ ఇప్పుడు కురిసిన వర్షాలకు చిన్న, పెద్ద వృక్షాలు అన్ని కలిపి 50 వేలకు పైగా చెట్లు నేలమట్టం కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఫారెస్ట్ ఏరియా భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రంలో వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 31వ తేదీ శనివారం రాత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు నమోదయ్యాయి. కాగా ములుగు జిల్లాలో కూడా వర్ష ప్రభావం ఉండగా.. అది ఫారెస్ట్ ఏరియాపై ఎక్కువ కనిపించింది. ఏకంగా 200 హెక్టార్లలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్టం అయ్యాయంటే మామూలు విషయం కాదు. అటవీ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో అసలు ఫారెస్ట్ ఏరియాలో ఇంత పెద్ద ఎత్తున చెట్లు కూలిపోవడంపై విచారణకు ఆదేశించారు.ఈ మేరకు వరంగల్ సీసీఎఫ్ ప్రభాకర్, ములుగు జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్, ఇతర అధికారులు విచారణ చేపట్టారు. మంగళవారం సాయంత్రం ఒక దఫా ఎంక్వైరీ చేసి, అక్కడి పరిస్థితిని పరిశీలించారు. చెట్లు నేలకూలిన ప్రదేశాన్నంతా కలియ తిరిగారు. ఒక్క గాలివానకే ఇంత పెద్ద నష్టం జరగడం ఇదే తొలిసారి అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మంగళవారం అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టగా.. బుధవారం టెక్నికల్ టీమ్ అధికారులు కూడా అటవీ ప్రాంతాన్ని సందర్శించి నివేదిక తయారు చేయను న్నట్లు తెలిసింది.అటవీ ప్రాంతం నేలమట్టం కావడంపై ఫారెస్ట్ అధికారులు శాస్త్రీయ కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు. ఈ మేరకు చెట్లు కూలిపోయిన ప్రదేశంలో మట్టి శాంపిల్స్ సేకరించారు. దాదాపు మూడు మీటర్ల లోతులో నుంచి మట్టి శాంపిల్స్ తీసుకుని, వాటిని ల్యాబ్‌కు పంపి పరీక్షించే పనిలో పడ్డారు. చెట్లు నేల కూలడానికి అసలు కారణాలు ఏంటి.. అక్కడి నేల స్వభావం ఏమైనా మారిందా.. లేదా ఇందులో కుట్ర ఏమైనా దాగి ఉందా.. అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. రెండు రోజుల కిందటే మట్టి శాంపిల్స్ కు పంపించగా.. అక్కడి నుంచి వచ్చే రిపోర్ట్ ఆధారంగా అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఒక వేళ నేల స్వభావం మారితే ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై కసరత్తు చేస్తున్నారు. భవిష్యత్తులో మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అటవీ ప్రాంత రక్షణ కోసం తగిన చర్యలు చేపట్టనున్నట్లు అటవీ శాఖ సిబ్బంది వివరించారు.వనదేవతలు సమ్మక్క-సారక్కల దయవల్లనే ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని మంత్రి సీతక్క అన్నారు. ఈ గాలి విధ్వంసం గ్రామాల్లో జరిగి ఉంటే భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ఉండేదని అన్నారు.

## మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి..

-మొదటిపేజీ తరువాయి

లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్.. నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్‌సీ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## ప్రజాపాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా?

### కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్

**హైదరాబాద్ :** తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్,



తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగాని తనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోంది. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదు. ఎలాగైనా దిలీప్ గొంతునొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న దిలీప్‌ను తక్షణమే విడుదల చేయాలి. 9 నెలలుగా తెలంగాణలో వాక్ స్వాతంత్రం లేదు. నిరంకుశ పాలన సాగుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## విద్యా వ్యవస్థ ఇంకా బలోపేతం కావాలి

**సిద్దిపేట జిల్లా:** విద్యావ్యవస్థ ఇంకా బలోపేతం కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్?రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీసీ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా ఈరోజు(గురువారం) జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో హరీష్?రావు ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్?రావు మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురు పుజోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ గురువులు అందరికీ గురు పుజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని వివరించారు. ఎవరికి దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయునికి దొరుకుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులు ఎప్పుడు సిద్దిపేట గౌరవాన్ని కాపాడారని చెప్పారు. రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో సిద్దిపేటను రెండో స్థానంలో ఉపాధ్యాయులు నిలిపారని ప్రశంసించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా త్రిబుల్ ఐటీలో మొదటిస్థానంలో ఉందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ తెలంగాణలోని పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. 'మన ఊరు - మన బడి' పథకంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా ప్రారంభించామని తెలిపారు. 'మన ఊరు - మన బడి' పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే ఆపేసిందని ఆరోపణలు చేశారు.రాష్ట్రంలో 1700 ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు సంబంధించిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్?లో ఉన్నామని..వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉచిత కరెంటు లేదని.. స్కవెంజరు?లు లేరని చెప్పారు.? విద్యా వలంటీర్లు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని తీసివేతలు, ఏరివేతలు కోతలు పెడుతున్నారని ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా నిలయంగా సిద్దిపేటను మార్చుకున్నామని చెప్పారు. ?సిద్దిపేట ప్రజలు అన్ని చదువులు చదవాలని అన్ని కోర్సులు అందుబాటులోకి తెచ్చినట్లు హరీష్?రావు వెల్లడించారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటి ప్రవాహం

-మొదటిపేజీ తరువాయి

అమల్లోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో భద్రాచలంలో గోదావరి కరకట్టపైకి యాత్రికుల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఇలాగే వరద ప్రవాహం పెరుగుతుంటే ఈ



సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. మరో పక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో, తెలుగు రాష్ట్రాల్లో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గోదావరి వరద ప్రవాహం మరింత పెరిగచ్చని అంటున్నారు. తాజాగా కురిసిన వర్షాల కారణంగా ఇప్పటికే ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాగా, ఈ ఏడాది జులై 27న భద్రాచలం వద్ద 53.9 అడుగుల మేర వరద రావడంతో అప్పట్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఆ సమయంలో గోదారి తీర ప్రాంతం అతలాకుతలం అయింది. ఇప్పుడిప్పుడే తేరుకుంటుండగా, మరోసారి నదిలో నీటి మట్టం పెరుగుతుండడంతో పరిసర ప్రాంత ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి వరద పెరుగుతోంది. దవళేశ్వరం కాటర్ బ్యారేజ్ వద్ద నుండి 8లక్షల 37వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదలవుతోంది.

### ఎస్సారెస్పీకి భారీ వరద.. 41 వరద గేట్ల ద్వారా నీటి విడుదల

**హైదరాబాద్ :** శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు భారీ వరద కొనసాగుతున్నది. ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీకి భారీగా వరద వస్తోంది. ప్రస్తుతం 2 లక్షల 25 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో 3లక్ష 24వేల క్యూసెక్కుల ఔట్ ఫ్లోను 41 వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ఎస్సారెస్పీలో గరిష్ఠ నీటిమట్టం 1,091 అడుగులు కాగా 1,089 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 73.458 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కాగా, భారీ వర్షాల నేపప్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.


## సంపాదకీయం

# హైడ్రా.. సాహసోపేతమైన చర్య!

చెరువుల ఆక్రమణలపై హైడ్రాతో పంజా విసిరిన సీఎం రేవంత్ రెడ్డి ధైర్యసాహసాలను సీపీఐ నారాయణ వంటి సీనియర్ కమ్యూనిస్టు నేతలు అభినందిస్తూనే.. ఈ సాహసం అత్యంత ప్రమాదకరమైందని సూచించడం చర్చనీయాంశం.ఎందుకంటే, కంటిసైగతో ప్రభుత్వాలను తలకిందులుగా మార్చే బడా రాజకీయ నాయకులు.. పారిశ్రామిక వేత్తలు.. సినీనటులు చెరువులను ఆక్రమించి చేపట్టిన భవంతులను నేలమట్టం చేయడం మాటలతో చెప్పినంత తేలిక కాదు. కానీ మాటల్లో కాదు చేతల్లో చూపుతున్నారు రేవంత్ రెడ్డి. పులిమీద స్వారీ చేసినా, పులి మీద నుండి దిగినా దాని నుండి ప్రమాదాన్ని ఎదుర్కొనే మనోధైర్యం ఉండాలి. అవసరమైతే పులితో పోరాడే సత్తా ఉండాలి. లేదంటే పులిని మచ్చిక చేసుకునే చాకచక్యం అయినా ఉండాలి. హైడ్రాతో అక్రమార్కులపై యుద్ధానికి దిగిన సీఎం రేవంత్ రెడ్డికి ఆ ధైర్యం, ఆ చాకచక్యం, ఈ గుండె నిబ్బరం ఉన్నాయి. ఈ దృష్టి లేకుండా ఆయన ఇంత రిస్క్ తీసుకోలేదనిపిస్తోంది. సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నట్లు పులిమీద సవారీ చేసినంత కాలం ఇబ్బంది ఉండదు. ఒక్కసారి పులిమీది నుండి కిందకు దిగితే పులికి ఆహారంగా మారక తప్పదనేది జీవిత సత్యం. చెరువుల్లో ఆక్రమణలు తొలగించడం ఆషామాషి కాదు. గడిచిన మూడు దశాబ్దాల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 180కి పైగా ఉన్న చెరువుల ఆక్రమణ యధేచ్ఛగా సాగింది. చెరువులను చెరపట్టిన రియల్టర్లు బహుళ అంతస్థుల భవనాలను కట్టి ఫ్లాట్లుగా అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇక సంపన్నులైన రాజకీయ నాయకులు.. పారిశ్రామికవేత్తలు మేమేమీ తక్కువ కాదంటూ చెరువులు... బఫర్ జోన్లలో ఫామ్ హౌజ్‌లు..పరిశ్రమలు.. కాలేజీలు కట్టుకున్నారు. మూడు దశాబ్దాల కాలంలో ముఖ్యమంత్రులుగా చేసిన నాయకులు చెరువుల ఆక్రమణను ఎందుకు అడ్డుకోలేకపోయారు? అసలు ఆయా సీఎంల అండదండలతోనే ఎంతోమంది చెరువులను అడ్డదిడ్డంగా ఆక్రమించి నిర్మాణాలను చేపట్టారనే ఆరోపణలూ ఉన్నాయి. సరే ఒకవేళ కాదనుకుందాం. మరి హైదరాబాద్ నగరంలో వరదలను నివారించేందుకు నిర్మించిన చెరువులు ఆక్రమణకు గురవుతుంటే ఆయా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోలేదు? పశ్చిమభాగం నుండి తూర్పు దిశగా మూసీ, ఈసీ నదులు ప్రవహిస్తుంటాయి. ఈ రెండు నదులతో పాటు ఇతర వాగులు పొంగిపొర్లడంతో 1908లో హైదరాబాద్ వరద ముంపుకు గురైంది. ఆ వరదలను దృష్టిలో పెట్టుకుని అప్పటి నిజాం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో నగరం చుట్టూ వందలాది గొలుసు కట్టు చెరువులను తవ్వించారు. ఒక చెరువు నిండితే వరద మరో చెరువుకు చేరుకునేలా... ఇట్లా వరద హైదరాబాద్‌ను ముంచెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అట్లాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల పేరిట రెండు తాగునీటి జలాశయాలను నిర్మించడం ద్వారా హైదరాబాద్ వరద ముంపు సమస్యకు పరిష్కారం కల్పించారు. కానీ.. ఆ చెరువులు ఆక్రమణకు గురవ్వడంతో నేడు చిన్నపాటి వర్షానికే వరద ముంపు నగర ప్రజలను ఇబ్బంది పెడుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కల్పించేందుకే సీఎం రేవంత్ రెడ్డి చెరువుల ఆక్రమణపై దృష్టి పెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా కట్టడాలను కూల్చి వేస్తున్నారని హరీష్ రావు, కేటీఆర్‌ల ఆరోపణ. కానీ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే ఎన్ కన్వెన్షన్ ఆక్రమణపై అసెంబ్లీ సభలో ప్రస్తావించారు. నేడు హైదరాబాద్ ప్రజలను వరద సమస్య నుండి విముక్తి చేసేందుకు చెరువుల ఆక్రమణలను తొలగిస్తుంటే రాజకీయంగా భయానక వాతావరణం నెలకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా ఇటువంటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వం తీరును ఇప్పటికే మెజారిటీ ప్రజలు మెచ్చుకుంటున్నారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తరువాత అనేక చెరువుల్లో వెలిసిన అక్రమ కట్టడాలపై హైడ్రాకు ఫిర్యాదుల వరద తాకిడి మొదలైంది. కేవలం జీహెచ్ఎంసీ పరిధిలోనే కాకుండా జంట జలాశయాల పరిధిలోని 111 జీవో లోపల కూడా ఆక్రమణలు తొలగించాలనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనికి తోడు హైడ్రా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 180 చెరువుల్లోని ఆక్రమణలను తొలగించడానికే హైడ్రాకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. చెరువుల్లో ఆక్రమణలు కూల్చడం, ఆ తరువాత శిథిలాలను అక్కడి నుండి తరలించడం కోట్ల రూపాయల డబ్బుతో కూడుకున్న వ్యవహారం. ఇక శిథిలాల తొలగింపు స్వంతంగా చేపట్టడం హైడ్రాకు ఆర్థికపరంగా సాధ్యమయ్యే అవకాశం లేదు. కాబట్టే ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టిన వ్యక్తుల నుండే రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా కూల్చివేతలు, శిథిలాల తొలగింపు వ్యయాలను రాబట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ భావిస్తున్నారు. ఇదే అంశాన్ని సీఎం, మంత్రులతో చర్చించనున్నారు. అయితే ఈ కూల్చివేతల్లోని న్యాయపరమైన అంశాల్లో ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ వచ్చినట్లయితే గ్రేటర్ పరిధిలో కూల్చివేతలు పూర్తి కావడానికి యేడాది, రెండేళ్లు పట్టే అవకాశం ఉంటుంది. దమ్ముంటే ఎంఐఎం ఎమ్మెల్యేలు నిర్మించిన కళాశాల భవంతులను కూల్చాలని బీజేపీ ఎమ్మెల్యేలు మతం రంగును పులిమినా, హైడ్రా వెనుకడుగు వేయలేదు. ఆ కట్టడాలపై హైడ్రా నోటీసులు జారీ చేసింది. మరి ఇప్పుడు హైదరాబాద్‌లోని చెరువుల్లో వెలిసిన అక్రమ కట్టడాల కూల్చివేత విషయంలో ప్రభుత్వానికి అండగా నిలిచే దమ్ము బీజేపీ నాయకులకు ఉందా? ఎందుకంటే... ఓ వర్గం కట్టడాల కూల్చివేత విషయంలో గొంతు విప్పుతున్న కమల దళం.. బడా పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకుల నిర్మాణాలను కూల్చాలని డిమాండ్ చేయగలుగుతుందా? బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు మాత్రం ఆక్రమణలను కూల్చాల్సిందే. అడ్డుకోవాలని ప్రయత్నించే వారిపైనా బుల్డోజర్లు నడపాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కూల్చివేతలను ప్రశంసిస్తున్నారు. కానీ గ్రేటర్ పరిధిలో 180 చెరువుల్లో 15వేలకు పైగా ఆక్రమణలు జరిగితే.. ఎంఐఎం నేతలు ఆక్రమించి నిర్మించిన కేవలం రెండు మూడు చెరువుల విషయంలో ప్రత్యేకించి డిమాండ్లు చేయడాన్ని మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం కాకుండా ఏ రకంగా అర్థం చేసుకోవాలి? హైడ్రా కూల్చివేతల విషయంలో నాపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదు అని సీఎం వ్యాఖ్యానించడం ద్వారా ఆయన అక్రమార్కుల గుండెల్లో బాంబులు పేల్చారు.

# పురాణ పురుషులు మల్లాది చంద్రశేఖరులు

ఆయన పురాణ ప్రవచనం గావిస్తుంటే పండిత పామరులు మంత్రముగ్ధులయి తీరాల్సిందే. ధర్మసందేహాలు కార్యక్రమంలో శ్రోతల సందేహాలకు సమాధానాలు చెబుతుంటే కార్యక్రమంలో లీనం కావాల్సిందే. భద్రాచాల సీతారాముల కల్యాణానికిగాని, తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు గాని, శ్రీశైలంలో భ్రమరాంబా మల్లికార్జునుల కల్యాణానికి గానీ వ్యాఖ్యానం చేస్తుంటే శ్రోతలు తమ చెవులు అప్పగించాల్సిందే. ఆయన గళం నుంచి వెలువడే ప్రతిమాటా సప్రామాణికం, సవ్యాఖ్యాన సహితం...ఆయనే అభినవ వేదవ్యాస మహర్షిగా లబ్ద ప్రతిష్టులైన పౌరాణిక సార్వభౌమ మల్లాది చంద్ర శేఖర శాస్త్రి. మల్లాది ప్రముఖ పండితులు, పురాణ ప్రవచకులు. ఆయన స్వరంలోని మాధుర్యం, రామాయణ, భారత, భాగవతాలపై ఆయనకున్న పట్టు కారణంగా పురాణ ప్రవచన ప్రముఖులలో ఆయన ప్రత్యేకతను సంతరించు కున్నారు. తన పదిహేనవ ఏట నుంచి ప్రారంభించిన ఈ ప్రవచన యజ్ఞం అసిధారావ్రతంగా కొనసాగుతునే ఉంది. సహస్ర చంద్ర దర్శనం చేసుకున్నా, శత జయంతి వేడుకల సమయాన్ని సమీపిస్తున్నా, జీరవోని గొంతుతో, ఉపన్యాసం, హరికథ, నాటకం, పురాణం కలిపి శ్రోతలను ఆకట్టుకునే విధంగా చేస్తున్న ప్రవచనాలు ఆయన అసమాన ప్రతిభకు నిదర్శనాలు.మల్లాది దక్షిణామూర్తి దంపతులకు 1925 ఆగస్టు 22న భాద్రపద శుక్ల తృతీయ నాడు అర్ధరాత్రి, అంటే తెల్లవారితే వినాయక చవితి అనగా సనాతన సత్సంప్రదాయం గల కుటుంబంలో ఆయన జన్మించారు. తాతగారు మల్లాది రామకృష్ణ విద్వత్ చయనుల వద్ద పెరిగిన క్రమంలో, నాయనమ్మ కృష్ణవేణి సోమిదమ్మ సాకగా, తాతగారే ఉపనయన సంస్కారం చేశారు. ఆయన వద్దనే తర్క ప్రకరణాలు, శ్రౌతస్మార్తాలు అభ్యసించారు. ఆయన పితృదేవులు దక్షిణామూర్తి శాస్త్రి పుష్పగిరి ఆస్థాన పండితులు. ఆర్షసంప్రదాయాన్ని ఆయన వద్దనే అలవరచుకున్నారు. పెత్తండ్రి వీరరాఘవ శాస్త్రి తర్కవేదాంత పండితులు. పినతండ్రి హరిశంకర శాస్త్రి తెనాలిలో వేదవిద్యా పరీక్షాధికారిగా పని చేసేవారు. పినతండ్రి వద్దే వేదాధ్యయనం గావించి, కంభంపాటి రామ్మూర్తి శాస్త్రి వద్ద పూర్వ మీమాంస, వ్యాకరణం నేర్చుకున్నారు. తెలుగు మాత్రం వీధిబడిలో చదువు కున్నారు. తాతగారికి, మనమడు పురాణ ప్రవచనం చెప్పాలని కోరిక. ఆంగ్ల విద్య అభ్యసిస్తే, ఉద్యోగం చేస్తానంటారని ఎలాంటి పరీక్షలు రాయ నివ్వకుండా తాత జాగ్రత్త పడ్డారు. అయితే శాస్త్రికి పురాణాలు చెప్పడం ఇష్టం ఉండేది కాదు. అది గ్రహించిన తాతగారు "చూడు నాయనా, పురాణ ప్రవచనం చెప్పాలంటే సంస్కృత వ్మాయం తెలిసి ఉండాలి. నిశిత పరిశీలన కావాలి. అన్వయం చెప్పగలిగి



ఉండాలి. వేదాంతం, తర్కం, ఛందస్సు తెలిసుండాలి. కాబట్టి దీన్ని అంత తేలికగా తీసేయకు" అని చెప్పేవారు. పదిహేడవ యేట తాత కాలం చేశారు. ఆయన దూరమైనా ఆయన సంకల్పం మాత్రం ఎప్పుడూ చంద్రశేఖర శాస్త్రిని అంటిపెట్టుకునే ఉంది. కొంత కాలం తరువాత బెజవాడ వెళ్లి వేదాంత శాస్త్రం చదవాలనే కోరికతో అమరావతి నుంచి గుంటూరు వెళ్ళారు. బస్టాండు కొచ్చాక పరిచయస్థులు కొందరు కనిపించి "పుష్పగిరి పీఠాధిపతులు ఇప్పుడు నరసరావు పేటలో ఉన్నారు. త్వరలో ఆయన మకాం మార్చేస్తారట. ఈలోగా నువ్వొకసారి వెళ్లి ఆయన దర్శనం చేసుకోవచ్చు" అని సలహా ఇచ్చారు. దాంతో వెంటనే నరసరావు పేటకు వెళ్ళి, స్వాములవారి దర్శనం చేసుకోగానే పీఠాధిపతులు 'నువ్వు అమరావతిలో పురాణ ప్రవచనం చక్కగా చెప్తావని తెలిసింది. నాకు కూడా వినాలని ఉంది, ఇవ్వాళ ఇక్కడ పురాణం చెప్పు" అన్నారు. ఆ మాటలను ఆదేశంగా తీసుకుని ఆయన ముందు వాల్మీకి రామాయణం చెప్పారు. స్వామివారు చాలా సంతోషించి, నెలకు 40 రూపాయల గ్రాసం మీద పుష్పగిరి ఆస్థానంలో పురాణ పండితునిగా నియమించారు. ఆయనతో పాటే ఊరూరూ తిరుగుతూ ఏడాదిన్నర పాటు చంద్ర శేఖర శాస్త్రి పురాణ ప్రవచనం చెప్పారు. తర్వాత పెత్తండ్రి మల్లాది వీరరాఘవశాస్త్రి బెజవాడలో బ్రహ్మ సత్రయాగం జరుపుతుంటే ఆయన కోరిక మేరకు అక్కడ సుమారు సంవత్సరం పాటు ప్రవచనం చేశారు. ఆయన ఇరవై అయిదవ ఏట సీతారామ ప్రసన్నతో వివాహం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత అంటే 1951లో ఆయనకు కొడుకు పుట్టాక తాతపై గల గౌరవంతో, జ్ఞాపకార్థం రామకృష్ణ అని పేరుపెట్టు కున్నారు. దివంగత ప్రధాని పాముల పర్తి నరసింహారావు, దివంగత ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, వంటి రాజకీయ ప్రముఖులతో పాటు చిత్తూరు వి.నాగయ్య, ఘంటసాల, ఎస్వీరంగారావు, కన్నాంబ వంటి వెండితెర నటీ నటులు ఆయన ప్రవచనాలను ఎంతో ఇష్టపడేవారు. ఒక సందర్భంలో చిత్తూరు నాగయ్య ఇంటికి పిలిచి భోజన వస్త్రాలతో సత్కరించి, చేతికి స్వర్ణకంకణం తొడగడం శాస్త్రి మరచి పోలేని జ్ఞాపకం. చాలామంది సినిమాలలో నటించమని అడిగితే ఇష్టం లేక తిరస్కరించారు. ఆయన ప్రవచనం చెబుతుండగా శ్రోతలు వింటున్నట్లుగా ఉండే దృశ్యాన్ని చిత్రీకరించాలని కొందరు దర్శకులు ప్రయత్నాలు చేసినా, ఎందుకనో అది కూడా వీలు పడక పోవడం యాదృచ్ఛికం.వందలాది రామాయణ, మహాభారత, భాగవత ప్రవచనాలూ నిర్వహించడమే కాకుండా, ప్రతియేటా ఉగాది నాడు పంచాంగ శ్రవణం చేసేవారు. దూరదర్శన్‌లో, సప్తగిరి చానల్‌లో ప్రవచనాలు కొనసాగించే ప్రయత్నం చేశారు. వయసు మీద పడుతుండడంతో, శారీరిక శక్తి సన్నగిల్లి, ప్రయాణాలు చేయ లేకుండా ఉన్న కారణంగా 2011 జనవరి నుంచి పురాణ ప్రవచనాలు చెప్పడం క్రమంగా తగ్గించారు. శ్రీవేంకటేశ్వర భక్తిచానల్, సప్తగిరి చానల్ వారు తమ చానల్‌లో ప్రవచనం చెప్పవలసిందే అని పట్టుబట్టడంతో తమ ఇలవేల్పు పట్ల ఉన్న భక్తి, గౌరవం మేరకు వారిని కాదనలేక పోయారు.శోకరసమైతే దుఖంలో దుఃఖ సాగరంలో, హర్ష దాయకమైతే ఆనందంతో మమేకమై పరవశించి పోయే ఆయన ప్రవచనంలో లీనమయ్యే తీరు దశాబ్దాల ప్రవచన కాలంలో శ్రోతల, ప్రేక్షక జన బాహుళ్యానికి సన్నిహితంగా ఉంచింది. మల్లాది చంద్రశేఖరశాస్త్రి సుదీర్ఘ పురాణ ప్రవచన ప్రస్థానంలో ఎందరో ప్రముఖులు, ప్రముఖ సంస్థలతో లెక్కలేనన్ని సన్మానాలు, సత్కారాలు, బిరుదులు పొందారు. అందులో ప్రముఖంగా తిరుమల తిరుపతి దేవస్థానాలలో శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో స్వామి వారి కల్యాణ వ్యాఖ్యాతగా అభినవ వ్యాస బిరుదును పొందారు. శృంగేరి పీఠాధిపతి చంద్రశేఖర స్వామి ఆశీర్వచనంతో సవ్యసాచి బిరుదును, భీముని పట్నం సద్గురు శివానందమూర్తి నెలకొల్పిన సనాతన ధర్మట్రస్ట్ ద్వారా ఎమినెంట్ సిటిజన్ అవార్డును అందుకోవడమే కాక మాజీ ప్రధాని పి.వి నరసింహారావుతో సత్కారం అందుకున్నారు. 2005లో ప్రతిష్ఠాత్మక రాజా-లక్ష్మీ అవార్డు ద్వారా వచ్చిన లక్ష రూపాయల నగదును సనాతన ధర్మట్రస్టుకు విరాళమిచ్చారు. పురాణ ప్రవచన సాంప్రదాయం కొనసాగాలనే తపనతో, ఎందరో శిష్యులను తమ ఆశయానికి అనుగుణంగా తీర్చిదిద్దిన పరమ భాగవతోత్తములు చంద్రశేఖర శాస్త్రి... 96 ఏళ్ళ వయసులో 14, 2022న వయోభారంతో పాంచభౌతిక కాయాన్ని వదిలి శివైక్యం చెందారు.

# పరమాణు సిద్ధాంత కర్త జాన్ డాల్టన్

ద్రవ్యం, పరమాణువులు, రసాయనిక చర్యలపై అనేక పరిశోధనలు చేసి ఆధునిక పరమాణు సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త, వాతావరణ శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత శాస్త్రవేత్త, జాన్ డాల్టన్. రసాయన శాస్త్రం అభివృద్ధికి, పదార్థాల న్నింటికీ విద్యుత్ ధర్మం ఉందనడానికి, అణుశక్తి వినియోగానికి డాల్టన్ పరమాణు సిద్ధాంతమే బాటలు పరిచింది. ఆయన వాతావరణ శాస్త్రం, వర్ణాంధత్వం మీద కూడా పరిశోధనలు చేశాడు. అణు సిద్ధాంతానికి ఆధునికతను సమకూర్చినవాడుగా చంద్రుడి మీద ఒక క్రేటర్ కు ఈయన పేరు పెట్టారు. ఇంగ్లండ్ లోని ఈగల్స్ ఫీల్డ్ గ్రామంలో ఓ పేద చేనేత కార్మికుడి అయిదుగురి సంతానంలో ఒకడుగా 1766 సెప్టెంబరు 6న పుట్టిన డాల్టన్ చిన్నతనంలోనే సైన్స్, గణితం, ఇంగ్లిషుల్లో పట్టు సాధించాడు. వాతావరణ శాస్త్రం (మెట్రియాలజీ)పై ఆసక్తి పెంచుకుని పరిశీలనకు కావలసిన పరికరాలను స్వయంగా రూపొందించు కున్నాడు. వాతావరణ పీడనం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ లాంటి విషయాలను రోజూ నమోదు చేసుకోవడాన్ని ప్రారంభించి జీవితాంతం కొనసాగించాడు. చనిపోయే చివరి రోజు వరకు ఆయన నమోదు చేసిన అంశాలు 2 లక్షల పైమాటే అంటే ఆయన నిర్విరామ కృషి అర్థం అవుతుంది. స్కూల్లో పిల్లలకు చదువు చెప్పడం, తండ్రికి సాయపడడంతో పాటు లాటిన్, గ్రీకు భాషలు నేర్చుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయుడుగా, వాతావరణ శాస్త్రవేత్తగా, రంగు అంధత్వంపై నిపుణుడుగా రూపుదిద్దుకున్నా, ఇరవై ఏడేళ్లకల్లా కళాశాల అధ్యాపకునిగా చేరినా పరిశోధనలు మానలేదు. మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీ, ఆయనకు ఉత్తేజపరిచే మేధో వాతావరణం మరియు ప్రయోగశాల సౌకర్యాలను అందించింది. ఇంగ్లండ్‌లోని కొండలు, లోయలు, పట్టణాలు తదితర ఎన్నో ప్రాంతాల్లో వాతావరణాన్ని పరిశీలించి, ఎక్కడైనా గాలి సమ్మేళనం ఒకేలా ఉందని తేల్చుకున్నాడు. అలా ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా 'పాక్షిక పీడన సిద్ధాంతం'



చెప్పగలిగాడు. ఆపై రసాయన చర్యలపై దృష్టి సారించి పరమాణు సిద్ధాంతాన్ని అందించాడు. పరమాణువులు ఎలా సంపర్కం చెందుతాయో తెలిపేలా మూలకాలకు డాల్టన్ ఏర్పరిచిన సంకేతాలకు ఇప్పటికీ అదే ప్రాధాన్యత ఉంది. లావోయిసియర్, అతని అనుచరులు భావించినట్లు గాలి ఒక విశాలమైన రసాయన ద్రావకం కాదని , ఒక మిశ్రమంలో ప్రతి వాయువు ద్వారా వచ్చే ఒత్తిడి స్వతంత్రంగా ఉండే ఒక యాంత్రిక వ్యవస్థ ఇతర వాయువుల ద్వారా ఒత్తిడి, మరియు మొత్తం పీడనం ప్రతి వాయువు పీడనాల మొత్తం అని వివరించాడు. ఏకపక్ష వ్యవస్థను ఉపయోగించి, సమ్మేళనాల శాతం కూర్పుల నుండి పరమాణు బరువులను లెక్కించడం కొన సాగించాడు. మిళితం చేయగల రెండు అంశాలు ఉంటే, వాటి కలయికలు ఒక నిర్దిష్ట క్రమంలో సంభవిస్తాయని పేర్కొన్నాడు. డాల్టన్ తన అణు సిద్ధాంతాన్ని 1808 లో ప్రతిపాదించాడుబీ సిద్ధాంతాన్ని శాస్త్రవేత్తలు విశ్వవ్యాప్తంగా ఆమోదించడానికి మరో శతాబ్దం గడిచింది. డాల్టన్ పరమాణు సిద్ధాంతం ప్రకారం... అన్ని పదార్థాలను విడదీయరాని మరియు నాశనం చేయలేని అణువులను విభిన్న ద్రవ్యరాశి మరియు లక్షణాలతో కలిగి ఉంటుందని సూచించింది. దీని కలయిక వాటి మూలకాల యొక్క భౌతిక స్వభావాన్ని నిర్ణయిస్తుంది. ఒక మూలకం యొక్క అన్ని పరమాణువులు ఒకేలా ఉంటాయి. వివిధ మూలకాల అణువులు పరిమాణం మరియు ద్రవ్యరాశిలో విభిన్నంగా ఉంటాయి. పరమాణువుల విభిన్న సంఖ్యా కలయికల ద్వారా సమ్మేళనాలు ఉత్పత్తి చేయబడతాయి. ఆంటోయిన్ లావోసియర్ మరియు జోసెఫ్ ప్రౌస్ట్ రచనలను అధ్యయనం చేయడం, విస్తరించడం ద్వారా డాల్టన్ బహుళ నిష్పత్తిలో నియమాన్ని అభివృద్ధి చేశారు (మొదటి సారిగా 1803 లో సమర్పించారు). వివిధ ఉష్ణోగ్రతలలో గాలి ద్వారా నీటి ఆవిరిని శోషించడం, బాష్పీభవనం, వాయువుల ఉష్ణ విస్తరణపై ఆయనచేసిన కృషి, డాల్టన్ యొక్క పాక్షిక ఒత్తిళ్ల నియమావళికి దారితీసింది. ఇది అణువు యొక్క ఆధునిక సిద్ధాంతం 1803 లో అతని ప్రతిపాదనకు తెలియ జేసింది. ప్రయోగాత్మకంగా, అనుభవ పూర్వక పద్ధతిలో ఫలితాలను పరీక్షించడం ద్వారా డాల్టన్ తన నిర్ధారణలకు చేరుకున్నందున, ఇది అణువు యొక్క మొదటి నిజమైన శాస్త్రీయ సిద్ధాంతాన్ని గుర్తించ బడింది. శాస్త్రవేత్తగా తన ప్రారంభ కెరీర్‌లో, డాల్టన్ రంగు అంధత్వాన్ని కూడా పరిశోధించాడు .ఈ విషయం అతనికి ప్రత్యక్ష అనుభవం ద్వారా సుపరిచితం. పుట్టినప్పటి నుండి ఈ పరిస్థితి అతని మరియు అతని సోదరుడిని ప్రభావితం చేసింది కాబట్టి, అది తప్పనిసరిగా వంశపారంపర్యంగా ఉండాలని డాల్టన్ సిద్ధాంతం చేశాడు. అతను తన సొంత కంటి కణజాలం యొక్క జన్యు విశ్లేషణలో ఆకుపచ్చ రంగును గ్రహించడం కోసం ఫోటోరిసెప్టర్‌ను కోల్పోతున్నట్లు వెల్లడించి నప్పుడు తన సిద్ధాంతాన్ని నిజమని నిరూపించాడు. ఎరుపు - ఆకుపచ్చ రంగు అంధత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితంగా, ఈ పరిస్థితిని ఇప్పటికీ "డాల్టోనిజం" అని పిలుస్తారు. డాల్టన్ నిరాడంబరమైన ఉనికిని కొనసాగించాడు. అనేక గౌరవాలను అందు కున్నాడు. డాల్టన్ 1844 లో మరణించే వరకు విస్తృత విషయాలపై తన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించాడు. అతను మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీలో క్రియాశీల సభ్యుడిగా,1822 నుండి, రాయల్ సొసైటీలో ఫెలోగా ఉన్నాడు. మాంచెస్టర్‌లో అతని అంత్యక్రియల ఊరేగింపులో 40,000 మందికి పైగా ప్రజలు ఊరేగారంటే ప్రజలకు ఆయనపై గల అభిమానం స్పష్టం అవుతుంది..

## వేతన జీవులకు ఆరోగ్య భద్రత కల్పించరా?

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు అక్రమాల జబ్బు సోకి మరుగున పడింది.గత మూడేళ్లుగా ఈహెచ్ఎస్ పథకం కింద వైద్య సేవల కోసం వెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు కొన్ని ఆస్పత్రులు వైద్యం అందించడానికి నిరాకరిస్తున్నాయి. ఈహెచ్ఎస్ పథకానికి సంబంధించి ఆసుప్రతులకు వందల కోట్ల వరకు బకాయిలు ఉండడంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ పథకం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ప్రీమియంతో కూడిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇందుకుగాను ప్రతినెల మూల వేతనంలో 1-2 శాతం ప్రీమియం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1972 నుంచి అమలవుతున్న సమీకృత వైద్య సహాయ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ రీయింబర్స్మెంట్ పథకాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్లు డబ్బులు చెల్లించి వైద్యం పొంది చికిత్స అనంతరం బిల్లులు సమర్పిస్తే నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. మొదట ఉద్యోగులకు, పెన్షనర్లకు అమలు చేసిన ఈ పథకాన్ని 2005 మార్చి నుంచి ఉత్తర్వు నెంబర్ 74 ద్వారా ఉపాధ్యాయులకు వర్తింపజేసింది. కానీ పథకం ఉద్యోగులకు స్వాంతన చేకూర్చలేకపోయింది. ఆస్పత్రుల నుంచి బిల్లులు పొందడం తర్వాత వాటిని సమర్పించడం, బిల్లులు మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం నెలల తరబడి ఎదురు చూడడం ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల మంజూరు కోసం తోటి ఉద్యోగులు అధికారులకు లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగులు వైద్య చికిత్సల కోసం వచ్చిన మొత్తం డబ్బులు కాకుండా అందులో సగం వరకే ప్రభుత్వం మంజూరు చేస్తుంది. గుండె జబ్బులు నరాలు, మెదడు సంబంధిత శస్త్ర చికిత్సలు, డెంటల్ చికిత్సలకు ఎంత ఖర్చయినా ఉత్తర్వు నెంబర్ 397 ప్రకారం రెండు లక్షల రూపాయల వరకే పరిమితి ఉండడంతో ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారాయి. ఈ వైద్య సేవల పథకం కేవలం కొన్ని ఆసుపత్రులకే పరిమితం కావడంతో ఉచిత వైద్య సేవల పథకాన్ని తేవాలని ఉపాధ్యాయ నేతలు గత తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. 2014 నవంబర్ 1 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు పరుస్తోంది. కానీ ప్రయోజనాలు అంతంత మాత్రమే. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు గత తొమ్మిదేళ్లుగా గత ప్రభుత్వం అమలు పరిచిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం సరైన ఆరోగ్య భరోసా ఇవ్వలేకపోతున్నది. ఈ పథకం కింద ప్రవేశపెట్టిన హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత చికిత్సలు పొందే వీలు ఉన్నా కూడా ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాకం వల్ల ఉద్యోగులు సరైన వైద్యం పొందలేకపోతున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు తమకు లాభం కలిగించే ట్రీట్మెంట్ మాత్రమే దీని కింద అందిస్తున్నాయి.

# గురు నానక్ యూనివర్సిటీ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ యూనివర్సిటీ మరియు విద్యాసంస్థలు సంయుక్తంగా విద్యార్థుల కోలాహలం నడుమ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని క్యాంపస్ లో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించి టీచర్స్ డే వేడుకలను జరుపుకున్నారు. ముందుగా విద్య సంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఐన గగన్ దీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత గురువులే ప్రముఖపాత్రను పోషిస్తారని మంచి, చెడు చెప్పి ఉన్నత శిఖరాలకు చేరుకునే అవసరమైన విషయాలను బోధిస్తారని . కొన్నిసార్లు తిట్టి కొన్ని సార్లు బుజ్జగించి పాఠాలు నేర్పిస్తారని , ఈ సమాజంలో మన పాత్ర ఏమిటో తెలియజేసి ఓమంచి మనిషిగా అదేవిధంగా సమాజంలో మంచి పౌరులని తీర్చిదిద్దే గొప్ప బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని అందుకే సమాజంలో వారి పట్ల ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉంటాయని వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీ శ్రీనివాసులు, డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ ఓనమాలు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారని అలాంటి గొప్ప



ఉపాధ్యాయులను గౌరవించుకోవడానికి ప్రతి ఏడాది మన దేశంలో సెప్టెంబర్ 5 న , ఉపాధ్యాయుడు, మార్గదర్శి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజా నాయకుడు, మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్మరించుకుంటూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల అనుబంధానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం ఈ వేడుకలు జరుపుతామని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకట రావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి ప్రతి విద్యార్థిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని ఈ వృత్తిలో రాణించడం అంత తేలికైన విషయం కాదని విద్యార్థుల్లో భయాలను పోగొట్టి, ఆత్మ విశ్వాసాన్ని నింపి సమాజంలో నిలబెట్టి జ్ఞానాన్నే కాదు విలువలను, ధైర్యాన్ని,ఆత్మ స్థైర్యాన్ని వారికి అందించి విద్యార్థులకు క్రమ శిక్షణను అలవాటు చేస్తూ అంతటి బాధ్యతను భుజాలపై మోసే గురువులు అంటే సమాజంలో ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని అలాంటి ఉపాధ్యాయులను ఏడాదికోసారి గౌరవించుకునే అవకాశం టీచర్స్ డే రోజు ప్రతి విద్యార్థికి దక్కుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారిపట్ల తమకున్న అభిమానాన్ని చాటుకోవాలని తెలియచేసారు. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి పార్థసారది, డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, డాక్టర్ రంగనాయకులు, డాక్టర్ కేదార్నాథ్, డాక్టర్ రేణుక బి వై , డాక్టర్ గీత త్రిపాటి, డాక్టర్ హరీష్ కుంద్రా, డాక్టర్ శీతల్ కుంద్రా, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషిసాయల్ ఇతర విభాగ అధిపతులు పాల్గొని సాఫ్ట్‌వేర్ నుంచి సినిమా స్టార్ వరకూ ప్రతి ఒక్కరూ తమకు అక్షరాలు నేర్పించిన టీచర్లను మరువలేరని , వ్యక్తి ఎంత ఎదిగినా దానికి పునాది వేసేది కచ్చితంగా టీచర్లే అని వారు ఇచ్చే అక్షర జ్ఞానం, వారందించే అవగాహన, లోతైన విశ్లేషణ, చెప్పే మాట, తిట్టే తిట్లు అన్ని విద్యార్థి మంచి కోసమే అని ఉపాధ్యాయులు రెండు మొట్టికాయలు వేసినా, తిట్టినా, అలిగినా,మాట్లాడకపోయినా అందులో విద్యార్థి శ్రేయస్సు దాగి ఉంటుందని , క్లాస్ రూముల్లో అల్లరి చేస్తే ఉపాధ్యాయులు కోప్పడుతున్న సమయాల్లో ఆ క్షణంలో టీచర్లు రాక్షసులుగా కనిపిస్తారు కానీ అంత కచ్చితంగా, కఠినంగా టీచర్లు ఎందుకున్నారో.. ప్రతి వ్యక్తి ఎదిగిన తర్వాత కచ్చితంగా తెలుస్తుందని ఆ క్రమశిక్షణే వారిని భావి భారత పౌరులుగా నిలబెడుతుందని వారి వారి ప్రసంగాల్లో తెలియజేసారు. చివరగా ఉత్తమ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్విహించారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతుంది

**సీసీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** చందంపేట మండలంలోని కోరట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కంబాల పల్లి %ూఔణ% రోడ్డు నుండి కోరట్ల వరకు %ూఋణఖీ% నిధుల నుంచి మంజూరు అయినా రూ. 80లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు బాలు నాయక్ అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమ క్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా



మారిందన్నారు. కార్యక్రమంలో %=ఃడీ% శాఖ అధికారులు %ూజుజు% శ్రీనివాస్,%ణజుజు% భాస్కర్,%జుజు% ఖాజాన్ గౌడ్,ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ %ణజు% సత్యానందం,మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్, %ూూజూ% చైర్మన్లు జాలె నరసింహ రెడ్డి, కొండ్ర శ్రీశైలం, సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, నాయిని మాధవ రెడ్డి, మాజి ఎంపీపీ పార్వతి చందు నాయక్, మాజీ జడ్పీటీసీ బుచ్చి లచ్చరాం నాయక్,ముక్కమల్ల వెంకటయ్య, ముత్యాల సర్వయ్య, ఏడ్పుల గోవిందు, కిన్నెర హరికృష్ణ,కొర్ర రాంసింగ్ నాయక్,దొండేటి మల్లా రెడ్డి, లెంకల గోవిందు, పాలగొని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాసబ్ చెరువు పై దృష్టి సారించాలి..


**హైడ్రాకు ఫిర్యాదు చేస్తాం:మాసాబ్ చెరువు పరిరక్షణ కమిటీ.**



**తుర్కయాంజాల్, సెప్టెంబర్ 05(శాసన సభ ):** తుర్కయాంజాల్ మాసబ్ చెరువు పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలోని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి చెరువును కాపాడాలని మాసాబ్ చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు అన్నారు. గురువారం తుర్కయంజాల్ మాసాబ్ చెరువు పరిరక్షణ కమిటీ ఆద్వర్యంలో మాసబ్ చెరువు లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై ఎఫ్టిఎల్ లేఅవుట్ చేసి అమాయక ప్రజలకు ఇళ్ల స్థలాల పేరుతో వ్యాపారం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులను, అట్టి అక్రమ లేఔట్లకు పర్మిషన్లు ఇచ్చిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాసబ్ చెరువు పై దృష్టి సారించాలన్నారు అఖిలపక్షం ఆధ్వర్యంలో హైడ్రా కమిషనర్ ను కలవనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాసబ్ చెరువు పరిరక్షణ సమితి నాయకులు గుత్త మహేందర్ రెడ్డి, కొంతం యాదిరెడ్డి, డి కిషన్, బొక్క వంశీధర్ రెడ్డి, జిఆర్ కరుణాకర్, ఆర్. కళ్యాణ్ నాయక్, కే. అరుణ్ కుమార్, బోసుపల్లి ప్రతాప్, రావుల వీరేశం, వడ్డగోని అజయ్, గౌని వినోద్, కొండ్రు పురుషోత్తం, ఏ మాధవరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురు వ్యక్తులు ఇబ్రహీం పట్నం పెద్దచెరువులో దూకి ఆత్మహత్య


**ఆర్థిక ఇబ్బందులే బలవన్మరణానికి కారణం**





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ ఐదు శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పెద్ద చెరువులో దూకి ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో ఓర్సుమంగ 38 భర్త కుమార్ కుమార్తె లావణ్య, కుమారుడు శరత్ మృతుల నివాసం హస్తినాపురం హైదరాబాదులో నివసిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్రహీంపట్నం చెరువులో దూకి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మంగ,శరత్ మృత దేహాలు లభించగా లావణ్య మృతదేహం కోసం గాలింపుచర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థులు ఇద్దరు ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ వనస్థలిపురం లో చదువుతున్నట్టు తెలిసిందన్నారు.

## పార్కింగ్ ప్లేస్ లలో కూరగాయల షాపులు పెట్టి కింది షాపులకు ఎంతో ఇబ్బందికరంగా మారింది




**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్** గత వారం రోజులకు కురుస్తున్న వర్షాలకి ఇబ్బందులు పడుతున్న పాల కేంద్రం కాంప్లెక్స్ అండర్ గ్రౌండ్ షట్టర్ మధ్య నుంచి ఒక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేయిస్తానని చెప్పి ఇంతవరకు చేపట్టని పనులు వర్షం వచ్చినప్పుడు షాపులన్నీ మునిగిపోతాయని భయంతో ఇబ్బందులు పడుతున్నారు మేనేజ్మెంట్ వారు తెలియజేసినప్పటికీ కూడా ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదు మహేష్ అంజి పరమేష్ దశరథ పరమేష్ వెంకటేష్ ఇట్టి సమస్య గురించి చెప్పడం జరిగింది

## పల్లె అంజయ్య మృతి బాధాకరం

**–నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె అంజయ్య మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలో అంజయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంజయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట %ూూజూ% చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,పల్లా శ్రీకాంత్ రెడ్డి, రమావత్ తూలిసిరామ్, వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకుల పంపిణీ



**దేవరకొండ సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ లో ఉంటున్న గుండోజు కోటయ్య కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అధ్యక్షుడు %చీమ%, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులతో కలిసి పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అధ్యక్షుడు %చీమ% మాట్లాడుతూ ఇలాంటి బీద కుటుంబాలను ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థలు వారికి చేతనైనంతవరకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కోటయ్యకు ఉన్న ఇల్లు కూలిపోవడం జరిగిందని ఇలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఎవరికి తోచిన సహాయం వారు చేయవలసిందిగా కోరినారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, సమాజసేవ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటుందని, దేవరకొండ నియోజకవర్గ ప్రజల అండ దండలు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వైయస్ కరుణాకర్, సత్యం టీచర్, గడ్డం వెంకటయ్య, %ూ×జ% యాదగిరి, చంద్రశేఖర్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, గణపతి, నెల్వాలపల్లి శేఖర్, రాము, శోభన్, గణేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఏళ్లకు ఒకసారి ఎన్నికల గురించి కాదు.

**ఐదు తరాల మన ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు మన బాలన్న**

**సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**




**దేవరకొండ సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** చందంపేట మండలంలోని హ్యాంక్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లేద్యతండ నుండి కొరట్ల వరకు %ూఋణఖీ% నిధుల నుంచి మంజూరు అయినా రూ. 2.25కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం గ్రామ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో %=ఃడీ% శాఖ అధికారులు %ూజుజు% శ్రీనివాస్,%ణజుజు% భాస్కర్,%జుజు% ఖాజాన్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆదివాసి గోండు మహిళను అత్యాచారం హత్యాయత్నం చేసిన వారికి కఠినంగా శిక్షించాలి

**జనసేన పార్టీ నాయకులు.. చందు నాయక్**




**దేవరకొండ సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర చందు నాయక్ దేవరకొండ నియోజకవర్గ సేవాలాల్ బంజారా సంఘం కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తలో డాక్టర్ మౌమితకు జరిగిన సంఘటన మరువకముందే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జైనూర్ మండలం,ఉస్సేగాం గ్రామానికి చెందిన గిరిజన ఆదివాసి గోండు మహిళాను అక్కడి ఒక వర్గానికి చెందిన మద్దుమ్ అనే ఉన్మాదితో పాటు మరికొంతామంది కలిసి మహిళను అత్యాచారం,అపై దాడి,హత్యాయత్నం చెయ్యడం దారుణమని అన్నారు వారిని కఠినంగా శిక్షించాల్సిందిగా కోరుతూ ఈ విషయాన్ని చొరవతీసుకొని గిరిజన మహిళకి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేవరకొండ నియోజకవర్గం సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మంగు నాయక్ తులసిరం నాయక్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గుండగోని మైసయ్య ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**ఉపాధ్యాయులు సమాజానికి ఆణిముత్యాలాంటి పౌరులను అందించాలి..**

**గురువులు దేవునితో సమానం..**

**ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు..**

**రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**

**విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలి.**

**కవి,రచయిత,రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్.**

**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం పాల్గొన్న ఎంపీలు,ఎమ్మెల్యేలు.**

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.**




**నల్లగొండ, సెప్టెంబర్5 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఉపాధ్యాయులు పట్టుదలతో పని చేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గుండగోని మైసయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కవి,రచయిత రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్,ఎంపీ,ఎమ్మెల్యేలు,కలెక్టర్,జాయింట్ కలెక్టర్ తో కలిసి ఉపాధ్యాయుడు,భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు దేవునితో సమానమని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని మంత్రి అన్నారు.తనకు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు దేవాలయాలను సందర్శించిన అనుభూతి కలుగుతుందని చెప్పారు.అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు కనిపిస్తున్నాయని,కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని,ఇలాంటి పరిస్థితులు మారాల్సిన అవసరం ఉందని అన్నారు.విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు టీచర్లు తమ సొంత పిల్లలను చదివించినట్లుగానే విద్యార్థులను,చదివించాలని,టీచర్లు పట్టదలతో పనిచేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చని అన్నారు.విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు జిల్లా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.విద్యావ్యవస్థ అభివృద్ధికి తనవంతు కృషిలో భాగంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలతో పాటు,ఇటీవల బొట్టు గూడ పాఠశాలను ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ నిధులతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన కవి,రచయిత,రాజ్యసభ సభ్యులు కోడూరి విశ్వవిజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారాల్సిన అవసరం ఉందని అన్నారు.”నేను నుండి మన” అనే మనస్తత్వాన్ని విద్యార్థుల్లో కల్పించాలని, అలాంటి సంస్కృతి,సంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని చెప్పారు.ఢిల్లీలో పబ్లిక్ పాఠశాలల్లో సీట్లు దొరకటం లేదని, అన్ని ప్రాంతాలలో ఆ విధమైన పరిస్థితిని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు..

**నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందుర్ రఘువీర్ రెడ్డి**

మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను కార్పొరేట్ విద్యా వ్యవస్థకు దీటుగా తీర్చిదిద్దాలని,ఇందుకు సామాజిక బాధ్యతగా పనిచేసి ప్రైవేట్ మాదిరిగానే డిజిటల్ విద్య వ్యవస్థకు కృషి చేయాలని అన్నారు.విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు.. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు.ప్రభుత్వ కృషికి ఉపాధ్యాయులు సైతం సహకరించాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శ్యామేల్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న దని,విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రపంచాన్ని నిర్మించే శక్తి ఉపాధ్యాయులకు ఉందని,ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు మూతపడుతున్నాయో ఉపాధ్యాయులు ఆలోచించాలని అన్నారు..

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు తగ్గట్టుగా బోధనా పద్ధతులు మారాల్సిన అవసరం ఉందని,ఇందుకు ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్య ఒక సాధనమని,విద్యావ్యవస్థలో కృత్యాధార పద్ధతికి ప్రాధాన్యత ఇవ్వాలని,చెడు మార్గం వైపు పయనిస్తున్న యువతను విద్య ద్వారా మళ్ళించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి స్వాగతోపన్యాసం చేయగా ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,టీ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఆర్డీఓ రవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం మంత్రి,పార్లమెంట్ సభ్యులు,ముఖ్య అతిథులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలు,పూలమాలలతో సత్కరించారు.. ఈ సందర్భంగా విద్యార్థినీల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.




**-అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు...**

**తుర్కయంజాల్,సెప్టెంబర్ 05(శాసన సభ ):** అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10, 11, 12, 21, 22, 18, 19 వార్డుల్లో రూ.8.96కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులకు కార్యరూపం ఇస్తున్నామని తెలిపారు. అన్ని వార్డులకు విరివిగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా




పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, టి. పి. సి. సి సభ్యులు, కౌన్సిలర్ కాకుమను సునీల్ , కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ భీమ్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, డా. రాగ్యా నాయక్, పన్నాల మధుసూదన్‌రెడ్డి, కొత్తకుర్మ కుమార్,శశివర్ధన్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏ.ఈ భిక్షపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రదానం పక్షోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఆదిత్య

**పెదకూరపాడు :** నేత్రదాన ఉద్యమంలో పాల్గొనండి.. దృష్టి సందేశ దాత అవుతారని మరణాంతరం మీకళ్ళను దానం చేయవచ్చని 75 త్యాలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వీర్నాల ఆదిత్య అన్నారు.పెదకూరపాడు మండలంలోని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆస్పత్రిలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ కొన్ని వేల మంది కంటి చూపు లేక చీకటిలో ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరు నేత్రదానం చేసి కంటి చూపు లేనివారికి ప్రసాదించాలని కోరారు.జన చైతన్య సమితి కార్యదర్శి తూల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నేత్రదానంపై ప్రజల్లో అవగాహన



కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. జన జనచైతన్య సమితి నిర్వాహకులు షేక్ లియాఖత్ ఆలీ మాట్లాడుతూ నేత్రదానం మనిషి మరణాంతరం మరో ఇద్దరికి చూపునిస్తుందని కేవలం కంటిలోని కార్నియా పురాణం మాత్రమే మరణాంతరం సేకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వేలితోటి అనిల్ కుమార్,ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి, విజయ, చైతన్య, హఫీజియ తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**నాంపల్లి, సెప్టెంబర్5 శాసనసభ న్యూస్ ప్రతినిధి** నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలోని మోడల్ స్కూల్ టీచర్లకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఉత్తమమైన వ్యక్తులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి, డాక్టర్లు ఇంజనీర్లు, కలెక్టర్స్, లాయర్లు ప్రతి ఒక్కరిని తయారు చేసేది కేవలం టీచర్ మాత్రమేనని ఆయన కొనియాడారు. టీచర్స్ ని గౌరవించాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు.

## ఘనంగా ఎలిమినేడు జెడ్పిహెచ్ ఎస్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్5**



**శాసనసభ ప్రతినిధి:** గురువారం జెడ్పిహెచ్ఎస్ ఎలిమినేడు పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులకు పోస్టర్లు తయారీ, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించినారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించినారు. ఇదే సందర్భంలో శ్రీ బజార్ బిక్షపతి గారు పిల్లలకు టై బెల్టుల్ని విరాళంగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అరుణ శ్రీ, వెంకటయ్య, రాజేందర్, బాలశౌరి, శ్రీలత, షమీం బేగం సుజాత మొదలైన వారు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం ఆద్వత్యంలో ఉపాధ్యాయ దినోత్సవం






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్5 శాసనసభ ప్రతినిధి** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ అఫ్ ఇబ్రహీంపట్నం, 320%జ%, రాజేష్ రీజియన్, జోన్ -%శ్రీశ్రీ% ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లోని 18 మంది టీచర్లకు శాలువాలతో సన్మానం చేసి గౌరవించడం జరిగింది..ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం ప్రెసిడెంట్ లయన్ సిహెచ్. నర్సింహ్మా, సెక్రటరీ లయన్ పండుగ బాలరాజ్, కోశాధికారి లయన్ జి. భీమ్ రావు మరియు లయన్ మెంబర్లు లయన్ కె.వి రమేష్ రాజు, లయన్ పి. వినోద్ కుమార్, లయన్ మల్లేష్ యాదవ్, లయన్ శశిధర్ అప్ప,లయన్ జెలమోని రవి, లయన్ నెల్లి అశోక్ కుమార్, లయన్ పాండు రంగా రెడ్డి,లయన్ ఆకుల యాదగిరి, లయన్ ఆర్. బాలరాజ్ ,స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,



**మంచాల,సెప్టెంబర్5 శాసనసభ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు .బకున రాచకొండల్ కు 41000/-,ఆకుల పెంటప్ప కు13000/-, లింగంపల్లి యాదమ్మ కు 30000/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోప్పరి దశరథ ముదిరాజ్,మంచాల మండల ఐఎన్ టియుసిఅధ్యక్షులు ఓరుగంటి లింగమయ్య గౌడ్, జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్,ప్రచార కార్యదర్శి మంతని పరమేష్ యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సురేష్ గౌడ్, గ్రామస్తులు మంథని ఐలయ్య యాదవ్,లింగంపల్లి శివ ముదిరాజ్ పాల్గొన్నారు.


## రోజుకో అత్యాచారం, గంటకో అఘాయిత్యం.. ఇదేనా మార్పు ?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఆసిఫాబాద్ జిల్లాకి సంబంధించిన ఆదివాసీ ఆడబిడ్డపై ఆగష్టు 31 న జరిగినట్వంటి అత్యాచారం మరియు హత్య యత్నం ను ఉద్దేశించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పిలుపునిచ్చారు. దానిలో భాగంగా ఈరోజు గాంధీ హాస్పిటల్ లో ఉన్న బాధిత మహిళను పరామర్శించడానికి వెళ్లిన శిల్పారెడ్డి బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి అండగా ఉంటామని భరోసనిచ్చారు

## బిజినెస్

# గుడ్‌న్యూస్.. తగ్గనున్న ఉల్లి ధరలు

## సుకన్య సమృద్ధి యోజనలో కీలక మార్పు



కూతుళ్ల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడం కోసం ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజనలో పెద్ద మార్పు చేసింది. ఈ పథకంలో కుమార్తె చదువు, పెళ్లికి డబ్బు ఏర్పాటు చేయగల సామర్థ్యం ఉంది. ఇప్పుడు తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు మాత్రమే కుమార్తె ఖాతాను ఓపెన్ చేయవచ్చు. ఇది జరగకపోతే ఈ ఖాతాను మూసివేయవచ్చు. ఎస్ఎస్‌వై స్కీమ్ రూల్ మార్పు గురించి వివరంగా తెలుసుకుందాం.. ఈ పథకాన్ని 2015లో ప్రారంభించారు కుమార్తెల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2015లో సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై పథకం)ను ప్రారంభించింది. ఈ ప్రభుత్వ పథకం కింద కేవలం రూ.250తో ఖాతా తెరవవచ్చు. దీనిపై ప్రభుత్వం కూడా 8.2 శాతం గట్టి వడ్డీ ఇస్తోంది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఇది కుమార్తెలను లక్షాధికారులను చేయడానికి ప్రసిద్ధి చెందింది. కుమార్తె భవిష్యత్తు కోసం భారీ నిధులను సేకరించేందుకు ఈ పథకంలో చేసిన తాజా నిబంధన మార్పు చేసింది కేంద్రం. ముఖ్యంగా జాతీయ చిన్న పొదుపు పథకాలలో భాగమైన అటువంటి సుకన్య ఖాతాలపై అమలు చేయబడుతుంది. కొత్త నియమం ప్రకారం, ఒక కుమార్తె ఈ ఖాతాను ఆమెకు చట్టబద్ధమైన సంరక్షకుడు కాని వ్యక్తి తెరిచినట్లయితే, ఆమె ఈ ఖాతాను సహజ తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకుడికి బదిలీ చేయాలి. అలా చేయని పక్షంలో ఆ ఖాతాను మూసివేయవచ్చు. నివేదిక ప్రకారం, పథకంలో ఈ మార్పు అక్టోబర్ 1, 2024 నుండి అమల్లోకి రానుంది. ఈ పథకం జనవరి-మార్చి 2024 త్రైమాసికానికి 8.2 శాతం అద్భుతమైన వడ్డీని అందిస్తోంది. సుకన్య సమృద్ధి యోజన అనేది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఇది మీ కుమార్తెకు 21 ఏళ్లు వచ్చేసరికి లక్షాధికారిని చేయగలదు. దాని లెక్కన చూస్తే 5 సంవత్సరాల వయస్సులో మీ కుమార్తె పేరు మీద ఎస్ఎస్‌వై ఖాతా తెరిచి దానిలో సంవత్సరానికి 1.5 లక్షలు పెట్టుబడి పెడితే, మీ కుమార్తెకు 21 సంవత్సరాలు వచ్చేసరికి 69 లక్షలకు పైగా వస్తుంది.

## ఖాతాదారులకు ఆ బ్యాంకు షాక్




భారతదేశంలో జనాభాకు అనుగుణంగా బ్యాంకు ఖాతాలను తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ప్రభుత్వాలు కూడా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని బ్యాంకు ఖాతాల ద్వారా అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంచడానికి జీరో బ్యాలెన్స్ ఖాతాలను కూడా అందిస్తుంది. ప్రభుత్వ చర్యలతో దాదాపు అందరికీ బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. అయితే ఇటీవల పెరిగిన నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో బ్యాంకులు వివిధ సేవలపై చార్జీలను సవరిస్తున్నాయి. తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) పొదుపు ఖాతాల కనీస సగటు బ్యాలెన్స్, డిమాండ్ డ్రాఫ్ట్ ఇష్యూ, డూప్లికేటింగ్ డీడీలు, చెక్కులు (ఈసీఎస్‌తో సహా), రిటర్న్ ఖర్చులు, లాకర్ అద్దె ఛార్జీలతో సహా కొన్ని క్రెడిట్-సంబంధిత సేవా ఖర్చులకు మార్పులు చేసింది. ఈ కొత్త ఛార్జీలు అక్టోబర్ 1, 2024 నుండి వర్తిస్తాయి. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ సవరించిన చార్జీల గురించి వివరాలను తెలుసుకుందాం. పీఎన్‌బీ సగటు బ్యాలెన్స్ నిర్వహణను త్రైమాసికం నుంచి నెలవారీ ప్రాతిపదికన మారుస్తోంది. ఇకపై సగటు గ్రామీణ ప్రాంతాల్లో రూ.500, సెమీ అర్బన్ రూ.1000, అర్బన్ %ఛ% మెట్రో రూ.2000 కనీస నెలవారీ సగటు బ్యాలెన్స్ నిర్వహించాల్సి ఉంటుంది. కనీస బ్యాలెన్స్ నిర్వహణ నిర్వహణలో విఫలమైతే రూ.50 నుంచి రూ.250 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. డిమాండ్ డ్రాఫ్ట్ మొత్తంలో 0.40 శాతం, కనిష్ట రూ.50, గరిష్టంగా రూ.15,000 వసూలు చేయనున్నారు. నగదు టెండర్‌కు వ్యతిరేకంగా ఉంటే 50 శాతం కంటే ఎక్కువ చార్జీలను విధించనున్నారు.

దేశంలో ఉల్లి ధరలు ఏ మాత్రం తగ్గడం లేదు. గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఖరీదైన ఉల్లిపాయలతో ఇబ్బందులు పడుతున్న ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రజలకు పెద్ద ఊరట లభించనుంది. దేశ రాజధాని, చుట్టుపక్కల నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.60కి చేరడంతో కేంద్ర ప్రభుత్వమే రాయితీపై ఉల్లిని విక్రయించాలని నిర్ణయించింది. ఈ ప్రాంతంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉల్లిని కిలో రూ.35కి విక్రయించనుంది. మార్కెట్‌లో ధరను తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం చర్యలతో దేశ వ్యాప్తంగా ధరలు దిగి రానున్నట్లు తెలుస్తోంది. కేంద్రం బఫర్ స్టాక్ విడుదల చేయనుండటంతో ధరలు మరంత తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఢిల్లీ-ఎన్సీఆర్‌లో గురువారం నుంచే ఉల్లి విక్రయాలు ప్రారంభించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. దీని కోసం వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌లను ఆదేశించింది. ఈ రెండు ప్రభుత్వ యూనిట్లు సాధారణ ప్రజలకు కిలో ఉల్లిని 35 రూపాయలకే అందజేస్తాయి. ప్రభుత్వ సంస్థలు చీూఖీజుణ, చీజజఖీ రెండూ సాధారణ ప్రజలకు చౌక ధరలకు ఆహార పదార్థాలను అందించడానికి ప్రభుత్వం తరపున పనిచేస్తాయి. ఈ సంస్థలు సెంట్రల్ స్టోర్లు, మొబైల్ వ్యాన్లు, ఇతర మార్గాల ద్వారా ప్రజలకు ఆహార పదార్థాలను రాయితీ ధరలకు అందించడానికి పని చేస్తాయి.



గత ఏడాది దేశవ్యాప్తంగా ఉల్లితో పాటు టమోటా ధరలు విపరీతంగా పెరిగినప్పుడు, ప్రభుత్వం నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్ ద్వారా ప్రజలకు తక్కువ ధరకు టమాటా, ఉల్లిపాయలను అందించింది. ద్రవ్యోల్బణం బారి నుంచి సామాన్య ప్రజలను కాపాడేందుకు ప్రస్తుతం ప్రభుత్వం తక్కువ ధరకే పిండి, పప్పులు, బియ్యాన్ని కూడా విక్రయిస్తోంది. గతేడాది ప్రభుత్వం 'భారత్' పేరుతో పిండి, పప్పులు, బియ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసింది. అయితే, ఇవి కొంతకాలంగా మార్కెట్‌లో అందుబాటులో లేవు. ఎందుకంటే వాటి ధరలను సవరించిన తర్వాత వాటిని మళ్లీ మార్కెట్లోకి విడుదల చేయనున్నారు.

## బంగారం ప్రియులకు శుభవార్త



దేశంలో బంగారం, వెండి ధరల్లో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటున్నాయి. గత వారం రోజులుగా బంగారం ధరలో పెరుగదల కనిపించడం లేదు. కేంద్ర బడ్జెట్ తర్వాత బంగారం ధరలు అమాంతంగా దిగి వచ్చాయి.అప్పటి నుంచి ఇప్పటి వరకు తగ్గుముఖం పడుతూనే ఉన్నాయి. మధ్యమధ్యలో కాస్త పెరుగుదల కనిపించినా.. గత వారం రోజులుగా కంటిన్యూగా తగ్గుతూనే ఉంది. మన దేశంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే ఈ ఏడాది భారత్‌లో బంగారం వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేస్తోంది. ఎందుకంటే ధరలు తగ్గడంతో డిమాండ్ మరింతగా ఉంటుందని, అందుకే బంగారం కొనుగోళ్లు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఇక తాజాగా సెప్టెంబర్ 5న దేశంలో బంగారం, వెండి మరోసారి తగ్గుముఖం పట్టాయి. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,680 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,750 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర రూ.84,900 వద్ద ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,830 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,900 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,680 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,750 ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,680 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,750 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,680 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,750 ఉంది.

## బ్యాంకు లాకర్ ఉందా?




బ్యాంకు లాకర్‌ను ప్రతి ఒక్కరికీ బ్యాంకులు అందించవు. బ్యాంకుల్లో లాకర్లను తీసుకోవాలంటే ఖాత్జాదారులు కొన్ని నిర్ధిష్ట నియమాలను పాటించాల్సి ఉంటుంది. నగలు, ముఖ్యమైన పత్రాలు ఇతర విలువైన వస్తువులను భద్రపర్చడానికి బ్యాంక్ లాకర్ సురక్షితమైన ప్రదేశం. చాలా బ్యాంకులు వారి కస్టమర్లకు లాకర్లను అందిస్తాయి. అయితే వాటి లభ్యత భిన్నంగా ఉంటాయి. మీ ఇంటికి సమీపంలో ఉన్న అద్భుతమైన సేవను అందించడానికి పేరుగాంచిన, మీరు ఇప్పటికే ఖాతాను కలిగి ఉన్న బ్యాంక్‌ని ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. చాలా బ్యాంకులు కస్టమర్‌లు ముందుగా సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతా తెరవాలని కోరుతున్నాయి. అదనంగా వారు ఇటీవలి పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటోతో పాటు, పాన్ లేదా ఆధార్ కార్డ్ వంటి గుర్తింపు, చిరునామా రుజువును అందించాలి. లాకర్ కేటాయించిన తర్వాత కస్టమర్‌కు ప్రత్యేకమైన కీ అందిస్తారు. అయితే బ్యాంక్ మాస్టర్ కీని కలిగి ఉంటుంది. లాకర్ కేటాయించడానికి బ్యాంకులకు సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా నగదు రూపంలో రీఫండ్ చేయగలిగే సెక్యూరిటీ డిపాజిట్ అవసరం. లాకర్‌ని ఉపయోగించడం కోసం నిబంధనలు, షరతులను వివరించే పత్రాన్ని బ్యాంక్ అందిస్తుంది. రెండు పార్టీలు ఈ చట్టబద్ధమైన ఒప్పందంపై సంతకం చేయాలి. లాకర్లు వివిధ పరిమాణాలలో అందుబాటులో ఉన్నాయి. కేటాయింపు అనేది లభ్యతపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వెయిటింగ్ పీరియడ్ ఉండవచ్చు. లాకర్‌ని అద్దెకు తీసుకునే ఖర్చు అనేది బ్యాంకు శాఖ ఉన్న స్థానం, లాకర్ పరిమాణం ఆధారంగా నిర్ణయిస్తారు. అనుమతించిన దానికంటే ఎక్కువసార్లు లాకర్‌ని సందర్శిస్తే అదనపు రుసుములు వర్తిస్తాయి. బ్యాంక్ లాకర్లు సాధారణంగా సురక్షితంగా పరిగణిస్తున్నా అవి పూర్తిగా ప్రమాద రహితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. లాకర్ల కంటెంట్‌కు తాము బాధ్యత వహించబోమని మెజారిటీ బ్యాంకులు స్పష్టంగా పేర్కొన్నాయి. ఫలితంగా విలువైన వస్తువులకు బీమా పొందడం మంచిది.

## స్పోర్ట్స్

### క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్..

# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు సర్వం సిద్ధం



2025 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తేదీలు ఖరారయ్యాయి. ప్రపంచంలోని వరల్డ్ క్లాస్ క్రికెట్ జట్లు 2025 జూన్ 11 నుంచి లార్డ్స్ క్రికెట్ మైదానంలో పోటీపడతాయి. ఈ మ్యాచ్‌కు టికెట్లు కావాలంటే మీరు ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవచ్చు. అంతర్జాతీయక్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు తేదీలు ఖరారయ్యాయి కాబట్టి ఈ మ్యాచ్‌ను చూడాలనుకునే క్రికెట్ అభిమానులు ఇప్పుడే టికెట్ల కోసం రిజిస్టర్ చేసుకోవచ్చు. క్రికెట్ జట్లు 2025 జూన్ 11 నుంచి 15 వరకు లండన్‌లోని ప్రసిద్ధ లార్డ్స్ క్రికెట్ మైదానంలో పోటీపడతాయి. వాతావరణం అనుకూలించకపోతే, జూన్ 16న మరో రోజు మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. ఇంతకుముందు, ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మొదటిసారి సౌతాంప్టన్‌లో, రెండోసారి ది ఒవల్‌లో జరిగింది. ఆ రెండు మ్యాచ్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లు విజయం సాధించాయి. ఇప్పుడు మూడోసారి లార్డ్స్‌లో ఈ మ్యాచ్ జరగబోతుంది." ఈ మ్యాచ్‌లో ప్రపంచంలోని అత్యుత్తమ రెండు క్రికెట్ జట్లు మాత్రమే పోటీపడతాయి. ఈ రెండు జట్లను ఎలా ఎంచుకుంటారు అంటే, ప్రస్తుతం జరుగుతున్న టోర్నమెంట్‌లో ఎక్కువ పాయింట్లు సంపాదించిన రెండు జట్లను ఈ ఫైనల్‌కు ఎంపిక చేస్తారు. ప్రస్తుతం రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు అగ్రస్థానంలో ఉంది, ఆ తర్వాత స్థానంలో ప్రస్తుత చాంపియన్ ఆస్ట్రేలియా జట్టు ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాలి కాబట్టి, ఏ జట్టు ఫైనల్‌కు వెళ్తుందో ఇప్పుడే చెప్పలేం. న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్ వంటి జట్లు కూడా ఫైనల్‌కు వెళ్లే అవకాశం ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు టికెట్లు కావాలంటే మీరు ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ మ్యాచ్‌ను చూడాలనుకునే క్రికెట్ అభిమానులు చాలా ఎక్కువగా ఉంటారని అంతర్జాతీయక్రికెట్ కౌన్సిల్ సీఈఓ జాఫ్ అలార్డిస్ అంచనా వేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మ్యాచ్‌లలో ఒకటి అయింది. 2025లో ఈ మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో మేము ఇప్పుడు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది" అని ఐసీసీ సీఈఓ జాఫ్ అలార్డిస్ అన్నారు.

## ఇండియాను గెలికిన బంగ్లా కెప్టెన్?



వరల్డ్ క్రికెట్లో చిన్న టీం గా కొనసాగుతున్న బంగ్లాదేశ్ జట్టు ఇటీవల అసమాన్యమైన ప్రదర్శనతో సరికొత్త చరిత్ర క్రియేట్ చేసింది అన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం బంగ్లాదేశ్ జట్టు పాకిస్తాన్ పర్యటనలో ఉంది. ఇక ఈ పర్యటనలో భాగంగా ఆతిథ్య పాకిస్తాన్ తో రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ ఆడింది అన్న విషయం తెలిసిందే. అయితే మొదటి మ్యాచ్ లో ఏకంగా పాకిస్తాన్ వారి సొంత గడ్డ మీదే 10 వికెట్ల తేడాతో ఓడించి ఘనవిజయాన్ని అందుకున్న బంగ్లాదేశ్ జట్టు ఇక రెండో టెస్ట్ మ్యాచ్ లోను అదరగొట్టేసింది. వరుసగా రెండు టెస్ట్ మ్యాచ్ లో కూడా విజయం సాధించి 2-0 తేడాతో సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది అన్న విషయం తెలిసిందే. అయితే బంగ్లాదేశ్ జట్టుకు టెస్ట్ ఫార్మాట్లో ఒక దేశ పర్యటనకు వెళ్లి టెస్టు సిరీస్ ను క్లీన్‌స్వీప్ చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. అయితే ఇలా పాకిస్తాన్ను చిత్తుగా ఓడించాము అనే జోష్లో ఏకంగా భారత జట్టుకు హెచ్చరికలు జారీ చేశాడు బంగ్లాదేశ్ కెప్టెన్ షంటో. భారత్తో జరిగే సిరీస్ లోను తాము ఇలాగే ఆడుతాము అంటూ తెలిపారు. పాకిస్తాన్తో జరిగిన టెస్ట్ సిరీస్లో రాణించిన ఆటగాళ్లు టీమ్ ఇండియాతో సిరీస్ లోను రాణిస్తే ఇక భారత జట్టుకు ఓటమి తప్పదు అంటూ వ్యాఖ్యానించాడు. భారత్తో జరగబోయే తదుపరి సిరీస్ తమకు ఎంతో కీలకము అంటూ చెప్పుకొచ్చాడు పాకిస్తాన్ పై గెలుపు మాలో నమ్మకాన్ని మరింత పెంచింది. ఈ సిరీస్ లో పర్ఫార్మ్ చేసిన ఆటగాళ్లు అటు భారత్ మీద కూడా ఇరగ దీస్తారని ఆశిస్తున్న.. మేము భారత్తో సిరీస్ కోసం పూర్తిగా సిద్ధంగా ఉన్నాం అంటూ బంగ్లాదేశ్ కెప్టెన్ షంటో కామెంట్ చేశాడు. ఈ క్రమంలోనే అతను చేసిన కామెంట్స్ కాస్త వైరల్ గా మారిపోయాయి అని చెప్పాలి. ఇది చూసిన నేటిజన్స్ ఒక్క సిరీస్ విజయానికి ఇంత బిల్డప్ అవసరమా.. టీమిండియా ఏమైనా పాకిస్తాన్ అనుకున్నావా..పెట్టుకుంటే మామూలుగా ఉండదు అంటూ సోషల్ మీడియాలో బంగ్లాదేశ్ కెప్టెన్ కామెంట్స్ ని ట్రోలింగ్ చేస్తున్నారు.

# రజతం సాధించిన సచిన్ ఖిలారీ




పారిస్ పారాలింపిక్స్ 2024లో భారత ఆటగాళ్ల ప్రదర్శన రికార్డు స్థాయిలో కొనసాగుతోంది. పోటీలు మొదలై 7వ రోజుకి చేరుకున్నాయి.. భారత్‌కు ఈ రోజు 21వ పతకం లభించింది. పురుషుల షాట్‌పుట్?ఎఫ్46 విభాగంలో భారత్‌కు చెందిన సచిన్ ఖిలారీ దేశానికి పతకాన్ని అందించాడు. ఆసియా రికార్డుని సృష్టించి రజత పతకం సాధించాడు. సచిన్ సర్జేరావు ఖిలారీ అత్యుత్తమంగా 16.32 మీటర్లు విసిరి విజేతగా నిలిచాడు. అయితే సచిన్ పసిడి పతకం గెలుచుకునే చాన్స్ ను కేవలం 0.06 మీటర్ల తేడాతో కోల్పోయాడు. పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 విభాగంలో ఫైనల్‌లో సచిన్ తొలి ప్రయత్నం 14.72 మీటర్లు, రెండో ప్రయత్నం 16.32 మీటర్లు, మూడో ప్రయత్నం 16.15 మీటర్లు, నాలుగో ప్రయత్నం 16.31 మీటర్లు, ఐదో ప్రయత్నం 16.03 మీటర్లు, ఆరో ప్రయత్నం 15.95 మీటర్లు. విసిరాడు. అయితే రెండో ప్రయత్నంలో విసిరిన 16.32 మీటర్ల ఆసియా కొత్త రికార్డుని సృష్టించింది. ఇంతకు ముందు కూడా ఈ రికార్డు సచిన్ పేరిట మాత్రమే ఉంది. సచిన్ మే 2024లో జపాన్‌లో జరిగిన ప్రపంచ పారా-అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించి ఆసియా రికార్డు సృష్టించాడు. కాగా కెనడాకు చెందిన గ్రెగ్ స్టీవర్ట్ 16.38 మీటర్లతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అంటే సచిన్ కేవలం 0.06 మీటర్లు వెనుకబడి తృటిలో స్వర్ణం కోల్పోయాడు. అదే సమయంలో ఇదే ఈవెంట్‌లో భారత్‌కు చెందిన మహ్మద్ యాసర్ ఎనిమిదో స్థానంలో నిలవగా, రోహిత్ కుమార్ తొమ్మిదో స్థానంలో నిలిచారు. 34 ఏళ్ల సచిన్ ఖిలారీ మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాకు చెందిన వ్యక్తి. 30 ఏళ్లలో పారాలింపిక్‌లో పతకం సాధించిన తొలి భారతీయ పురుష షాట్‌పుటర్‌గా నిలిచాడు.

# అతనితో స్క్రీన్ షేర్ చేసుకోవడం అమేజింగ్



మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపును సంపాదించుకుంది. రీసెంట్ గా గుంటూరు కారంలో మూవీనిలో ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఇక ఈ ముద్దుగుమ్మ మహేష్ బాబు సరసన నటించిన సంగతి తెలిసిందే. మరి ఇప్పుడు  అనే సినిమాలో నటిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తమిళ్ స్టార్ దళపతివిజయ్ తాజా సినిమా  (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)'. క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభు తెరకెక్కించిన ఈ మోస్ట్ ఏవైటెడ్ పాన్ ఇండియా మూవీలో మీనాక్షి చౌదరిహీరోయిన్ గా నటించిన. ఏజిఎస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ పై కల్పాతి ఎస్ ఆఘూరమ్ , కల్పతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియామూవీ తెలుగు వెర్షన్ ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో సెషనల్ వైడ్ గా ఈ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ కాగా..సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి మీడియాతో ముచ్చటించింది. 'విజయ్ తో వర్క్ చెయ్యటం వండర్ ఫుల్ ఎక్స్పీరియన్స్. విజయ్ పాలిటిక్స్ కి ఎంటర్ అయ్యే ముందు చేసిన లాస్ట్ సినిమా ఇది. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవటం అమేజింగ్ ఎక్స్ పీరియన్స్. సినిమా రిలీజ్ కోసం చాలా ఎక్సయిటింగ్ గా ఎదురు చూస్తున్నాను. ఈ మూవీలో రోల్ కోసం డైరెక్టర్ నన్ను అప్రాచ్ అవటం చాలా సంతోషంగా భావిస్తున్న 'అంటూ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. విజయ్ తీసిన ఏ సినిమా అయినా గాని సూపర్ హిట్ నే అందుకుంది. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో చూడాలి.



# వరుణ్ సందేశ్ మిస్టరీ థ్రిల్లర్..

## నింద ఓటీటీ ఎంట్రీకి టైం ఫిక్స్


కొత్త బంగారు లోకం, హ్యాపీ డేస్ సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు వరుణ్ సందేశ్ మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో వరుణ్ సందేశ్ లీడ్ రోల్ పోషించిన చిత్రం నింద క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రానికి రాజేశ్ జగన్నాథం దర్శకత్వం వహించాడు. కాండ్రకోట మిస్టరీ క్యాప్షన్‌తో వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ చిత్రం జూన్ 21న థియేటర్లలో విడుదల కాగా మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. కాగా ఇప్పుడిక ఓటీటీలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. నింద పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో సెప్టెంబర్ 6న ప్రీమియర్ కానుంది. మరి ఓటీటీలో ఎలాంటి స్పందన తెచ్చుకుంటుందనేది చూడాలంటున్నారు సినీ జనాలు. నిందలో తనికెళ్ల భరణి, భద్రమ్, చత్రపతి శేఖర్, సిద్ధార్థ్ గొల్లపూడి, శ్రేయా రాణిరెడ్డి, అన్నీ, క్యూ. మధు, సూర్య, అరుణ్ దలై, మైమ్ మధు కీలక పాత్రల్లో నటించారు.



# నాని హీరోగా 'హిట్ 3'

తెలుగు కథానాయకుడు నాని వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. రీసెంట్‌గా సరిపోదా శనివారంతో హిట్ అందుకున్న ఈ నటుడు మరో క్రేజీ మూవీని అనౌన్స్ చేశాడు. నాని బ్యానర్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో హిట్‌తో పాటు హిట్ 2 రాగా రెండు బ్లాక్ బస్టర్‌లు అందుకున్నాయి. అయితే ఈ ఫ్రాంచైజీ నుంచి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాడు. తాజాగా ఈ సినిమా గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. గ్లింప్స్ చూస్తుంటే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రానుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇక హిట్ సినిమా ఫ్రాంచైజీ విషయానికి వస్తే.. నాని నిర్మాణంలో ఈ చిత్రాలు రాగా.. మొదటి పార్ట్‌లో విష్వక్ సేన్ నటించగా.. సెకండ్ పార్ట్‌లో అడివి శేష్ నటించాడు.

# మగబిడ్డకు జన్మనిచ్చిన హీరోయిన్



అత్తారింటికి దారేది' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్లో మంచి పేరు తెచ్చుకున్నారు హీరోయిన్ ప్రణీతా సుభాష్. తాజాగా ప్రణీతా సుభాష్ తన రెండవ బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పటికే ప్రణీతకు కూతురు ఉండగా..ఇవాళ సెప్టెంబర్ 5న పండంటి మగబిడ్డకు తల్లి అయ్యారు.ఈ మేరకు ప్రణీత స్పందిస్తూ..'మా కుంటుంబం అంత థ్రిల్‌గా ఉన్నాము. నా కుమార్తె అర్నా..బాబుని 'బేబీ' అని పిలుస్తుంది, కానీ తన సోదరుడని..పాప ఇంకా గ్రహించలేదని అనుకుంటున్నాను" అని ప్రణిత తెలిపింది. కాగా ప్రణీత 2022 జూన్‌లో పండంటి ఆడబిడ్డకు జన్మించింది. పాప పుట్టిన తర్వాత ప్రణీత మళ్లీ సినిమాల్లోను నటించింది. కాగా ఇటీవల కాలంలో తెలుగు ఢీ డ్యాన్స్ షోలో కూడా కొన్ని ఎపిసోడ్‌లకి ప్రణీత జడ్జీగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఉన్నపళంగా ప్రణీత ప్లేస్‌లోకి బ్యూటీ హన్సిక ఎంట్రీ ఇవ్వగా అందరు షాక్ అయ్యారు. ఇక ప్రణీత లేటెస్ట్ పోస్ట్ తో క్లారిటీ వచ్చేసింది. 2021లో వ్యాపారవేత్త నితిన్ రాజుతో ప్రణీత వివాహం జరిగింది. కరోనా ఆంక్షల నేపథ్యంలో అతికొద్ది మంది సన్నిహితులు, బంధువుల సమక్షంలో వీరి పెళ్లి వేడుక జరిగింది. 'ఏం పిల్లో.. ఏం పిల్లడో' సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ప్రణీత.. 'రభస', 'డైనమైట్' సహా పలు చిత్రాల్లో నటించింది. పవన్ కల్యాణ్ సరసన 'అత్తారింటికి దారేది' సినిమాలో నటించి 'బాపు బొమ్మ'గా పాపులర్ అయ్యింది.




# 'సింబా' వచ్చేస్తున్నాడు

## నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీపై ప్రశాంత్ వర్మ పోస్ట్.?

టాలీవుడ్ అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ వెండితెరపైకి ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. ఇక మోక్షజ్ఞ ఎంట్రీ ఎప్పుడా అని అటు నందమూరి ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మోక్షజ్ఞ మొదటి సినిమాకు దర్శకత్వం వహించేది హన్‌మాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ అని ఇప్పటికే ప్రకటించారు. ఇక ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నాడు ప్రశాంత్ వర్మ. సింబా వచ్చేస్తున్నాడు.. శుక్రవారం ఉదయం 10.36 గంటలకు సింబా ఫస్ట్ లుక్ అంటూ ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. అయితే సెప్టెంబర్ 6న మోక్షజ్ఞ బర్త్‌డే. ఈ సందర్భంగానే మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు ఈ సినిమాను గ్రాండ్‌గా లాంచ్ చేసేందుకు టీం ప్లాన్ చేస్తోందట. ఇక ఈ సినిమాను బాలయ్య సొంతంగా ప్రొడ్యూస్ చేయబోతున్నాడని.. ఆయన చిన్న కూతురు తేజస్విని ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించబోతోందని ఇండస్ట్రీ జనాల టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918